PRGI Reg No -“APTEL/26/A1193

నేటి
# శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

చదవండి..... చదివించండి...

ప్రతిక్షణం... ప్రజల కోసం...
www.netishubhodaya.com
96965 71571

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, సంపుటి 01, సంచిక 16, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8, శనివారం - 07 - మార్చి - 2026 , వెల రూ.5/-

## అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధంలో వందలాది చిన్నారులు మృతి


2లో

యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ఇరాన్‌లో 181 మంది చిన్నారులు మృతి

లెబనాన్‌లో 7గురు, ఇజ్రాయెల్‌లో ముగ్గురు, కువైట్‌లో ఒకరు మృతి

## 16 ఏళ్ల లోపు పిల్లలకు సోషల్ మీడియా వినియోగంపై నిషేధం: కర్ణాటక ప్రభుత్వం నిర్ణయం


2లో

బడ్జెట్ సమర్పణ సందర్భంగా ప్రకటించిన సిద్ధరామయ్య

పిల్లలు మొబైల్ ఫోన్ వ్యసనం బారిన పడకుండా ఈ నిర్ణయం

## ఇరాన్ విషయం పూర్తయ్యాక క్యూబా సంగతి చూస్తాం: ట్రంప్ హెచ్చరిక


2లో

అనుకున్న దానికంటే వేగంగా ఇరాన్‌పై దాడులు కొనసాగిస్తున్నామన్న ట్రంప్

ఇరాన్ నావిక దళాన్ని నాశనం చేశామని తెలిపిన ట్రంప్

# ఏపీలో 13 ఏళ్ల లోపు పిల్లలకు సోషల్ మీడియా నిషేధం

## 90 రోజుల్లోగా చర్యలు చేపడతామన్న సీఎం చంద్రబాబు

- సీఎం చంద్రబాబు కీలక ప్రకటన
- 13 నుంచి 16 ఏళ్ల వయసు వారిపై ఇంకా నిర్ణయం తీసుకోవాల్సి ఉందని వెల్లడి
- జాతీయ స్థాయిలోనూ పాలసీ తేవాలని కోరిన టీడీపీ



అమరావతి: సోషల్ మీడియా వినియోగంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో 13 ఏళ్లలోపు పిల్లలు సోషల్ మీడియా వాడకుండా నిషేధం విధిస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. శుక్రవారం అసెంబ్లీలో ద్రవ్య వినిమయ బిల్లుపై మాట్లాడుతూ ఆయన ఈ కీలక విషయాన్ని వెల్లడించారు. రాబోయే 90 రోజుల్లోగా దీనికి సంబంధించి మిగతా..2లో


## బొత్సకు మళ్లీ అస్వస్థత... పరిస్థితి గమనించి సూచన చేసిన పయ్యావుల


2లో

- శాసనమండలిలో ప్రసంగిస్తుండగా బొత్సకు అస్వస్థత
- విషయం గమనించి విశ్రాంతి తీసుకోవాలన్న మంత్రి పయ్యావుల
- వెంటనే మండలికి చేరుకుని పరీక్షలు చేసిన వైద్యులు
- బీపీలో హెచ్చుతగ్గుల వల్లే ఇబ్బంది పడ్డారని వెల్లడి
- ప్రస్తుతం ఆరోగ్యం నిలకడగానే ఉందన్న డాక్టర్లు

## నేడు ఢిల్లీలో 110 దేశాల ప్రతినిధులతో సదస్సు...


ఏపీ బ్రాండ్ ఇమేజ్‌పై సీఎం చంద్రబాబు ప్రజెంటేషన్


2లో

- నేడు ఢిల్లీలో రైసినా డైలాగ్ 2026 సదస్సు
- హాజరుకానున్న సీఎం చంద్రబాబు
- సాంకేతికత వినియోగం మరియు సుపరిపాలనపై కీలక ఉపన్యాసం చేయనున్న ముఖ్యమంత్రి
- సదస్సుకు హాజరుకానున్న 110 దేశాలకు చెందిన 2,700 మంది అంతర్జాతీయ ప్రతినిధులు
- రియల్ టైమ్ గవర్నెన్స్ సహా ఏపీ మోడల్‌ను ప్రపంచానికి వివరించనున్న చంద్రబాబు

## కొన్ని దేశాలు మధ్యవర్తిత్వానికి ప్రయత్నిస్తున్నాయి

- ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్
- అమెరికా ఇజ్రాయెల్ యుద్ధంపై స్పందించిన ఇరాన్ అధ్యక్షుడు
- కొన్ని దేశాలు మధ్యవర్తిత్వం వహిస్తున్నాయన్న మసూద్ పెజెష్కియాన్
- ఇజ్రాయెల్ పైకి అత్యాధునిక ఖోరంషహర్-4 క్షిపణుల ప్రయోగం
- ఇరాన్ నేవీని నామరూపాల్లేకుండా చేశామన్న అమెరికా
- భారీ బాంబులతో ఇరాన్ అణు కేంద్రాలపై విరుచుకుపడ్డ బి-2 బాంబర్లు



ఢిల్లీ: అమెరికా, ఇజ్రాయెల్ దాడులతో పశ్చిమ ఆసియాలో యుద్ధ మేఘాలు కమ్ముకున్న వేళ.. ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ హత్య తర్వాత తీవ్రతరమైన ఉద్రిక్తతలను తగ్గించేందుకు “కొన్ని దేశాలు మధ్యవర్తిత్వ ప్రయత్నాలు ప్రారంభించాయి“ అని ఆయన ప్రకటించారు. ప్రాంతీయ మిగతా..2లో

## కలరి మార్షల్ ఆర్ట్ ను ప్రయత్నించిన రాహుల్ గాంధీ...

- కేరళలోని ఇడుక్కి మరియన్ కాలేజీలో రాహుల్ గాంధీ సందడి
- విద్యార్థుల కోరిక మేరకు కలరి విన్యాసాలు చేసిన రాహుల్
- కలరిపయట్టు అన్ని మార్షల్ ఆర్ట్స్ కు తల్లి అని కితాబు
- సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియో
- మహాత్మా గాంధీ శ్రీనారాయణ గురు భేటీ శతాబ్ది ఉత్సవాల్లో పాల్గొన్న వైనం



ఢిల్లీ: లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ కేరళ పర్యటనలో ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. ఇడుక్కి జిల్లాలోని మరియన్ కాలేజీ (కుట్టిక్కనం క్యాంపస్) విద్యార్థులతో ఆయన ఉల్లాసంగా గడిపారు. ఈ సందర్భంగా కేరళ అత్యంత ప్రాచీన యుద్ధ విద్య అయిన ‘కలరిపయట్టు‘ (కలరి) విన్యాసాలను విద్యార్థులతో మిగతా..2లో

## ఈ నెలాఖరు నాటికి నక్సలిజం పీడ విరగడవుతుంది

- దేశాన్ని నక్సలిజం రహితంగా మార్చే ప్రక్రియ తుది దశకు చేరుకుందన్న అమిత్ షా
- సీఆర్‌పీఎఫ్, కోబ్రా బెటాలియన్లపై ప్రశంసలు
- ఆయుధాలు పట్టే వారికి ఆయుధాలతోనే సమాధానం ఇస్తామని హెచ్చరిక



ఢిల్లీ: దేశంలో వామపక్ష తీవ్రవాదాన్ని పూర్తిగా తుడిచిపెట్టేస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా మరోసారి స్పష్టం చేశారు. ఒడిశాలోని కటక్‌లో జరిగిన సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్) 57వ రైజింగ్ డే వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మిగతా..2లో

## ఇది ఉత్తి దండగ ప్రచార పర్వం తప్ప మరొకటి కాదు

కాంగ్రెస్ ప్రభుత్వ 99 రోజుల ప్రణాళికపై హరీశ్ రావు విమర్శలు


2లో

- గతంలో ఇచ్చిన దరఖాస్తులు ఇంకా చెత్తబుట్టల్లోనే ఉన్నాయని వెల్లడి
- రైతు భరోసా ఇవ్వకుండా అన్నదాతలను నడిరోడ్డుపైకి తెచ్చారని ఆగ్రహం
- పాలన గాలికి వదిలి పబ్లిసిటీ పాకులాడుతున్నారని మండిపాటు



## రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి లేఖ

- అంబర్ పేట ఫ్లైఓవర్ కింద సర్వీస్ రోడ్డు నిర్మాణంలో అడ్డంకులు
- సర్వీస్ రోడ్డు పూర్తికాకపోవడంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారన్న కిషన్ రెడ్డి
- రేవంత్ రెడ్డి చొరవ చూపి సమస్య పరిష్కరించాలని కోరిన కేంద్ర మంత్రి

2లో

# అందుకే మాదిగల వైపు నిలబడ్డా

## ఈ అంశాన్ని 20 ఏళ్ల నుంచి గమనిస్తున్నా

‘ మేం మాటలతో గెలవలేదు..

కమిట్‌మెంట్‌తో గెలిచాం



హైదరాబాద్: చాలా కాలం నుంచి ఎస్సీ వర్గీకరణ అంశం నలుగుతోందని, ఈ అంశాన్ని 20 ఏళ్ల నుంచి గమనిస్తున్నాని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్ శిల్పకళా వేదికలో తెలంగాణ మాదిగ ఉద్యోగుల సమన్వయ కమిటీ నిర్వహిస్తున్న ధన్యవాద సభలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. ‘ మేం మాటలతో గెలవలేదు.. కమిట్‌మెంట్‌తో గెలిచాం. వర్గీకరణ అంశంలో మాదిగవైపు న్యాయం ఉంది. అందుకే ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా మాదిగల వైపే నిలబడ్డాను. తెలంగాణ పునర్నిర్మాణంలో మాదిగల భాగస్వాములు కావాలి. ప్రజల జీవితాల్లో మార్పు రావాలన్న బలమైన ఆకాంక్షతో 2023 ఎన్నికల్లో కష్టపడి ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారు. 2023 లో మా దగ్గర అధికార యంత్రాంగం, అక్రమ సంపాదన లేదు.. చాలా కాలం నుంచి ఎస్సీ వర్గీకరణ అంశం నలుగుతోంది. పోరాటంలో కొంత మంది ప్రాణాలు కూడా పోయాయి. ఎలా అయితే సాధించుకోవాలన్న తపనతో కొందరు ప్రాణ త్యాగాలు చేశారు. ఎన్నో చిక్కుముడులు, కమిషన్లు,తర్జనభర్జనలు జరిగాయి. 20 ఏళ్ల నుంచి ఈ సమస్యను ప్రత్యక్షంగా నేను చూస్తూ వస్తున్నాను. మీరు కోట్లాడిన ప్రతి సందర్భంలో నా చేతనైనా సాయం చేస్తూ వచ్చాను. క్రిష్ణ మాదిగ, సతీష్ మాదిగ నా దగ్గరకు వచ్చినప్పుడు చేతనైన సాయం చేసి అండగా నిలిచాను. అసెంబ్లీలో వాయిదా తీర్మానం ప్రవేశపెట్టినప్పుడు ఆనాటి పాలకులు సంప్ర వెంకటవీరయ్య, సంపత్ కుమార్ తో పాటు నన్ను బయటకు గెంటివేశారు. నాకు మహాభారతంలో కర్ణుడు, బార్బరీకుడు అనే పాత్రలు ఇష్టం. కర్ణుడికి అవమానం జరిగినప్పుడు పోరాటం చేశారు.. మిత్రధర్మాన్ని నేరవేర్చాడు. నేను కూడా మిత్రధర్మాన్ని నిర్వర్తించాను.. మాదిగలకు నేను అండగా నిలబడ్డాను. నా శక్తి ఉన్నంతవరకూ మీకు సాయం చేస్తాను’ అని సీఎం రేవంత్ తెలిపారు

### అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధంలో
# వందలాది చిన్నారులు మృతి

ఢిల్లీ: అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ దాడుల కారణంగా పశ్చిమాసియాలో వందల సంఖ్యలో చిన్నారులు ప్రాణాలు కోల్పోయారని యూనిసెఫ్ ఆందోళన వ్యక్తం చేసింది. గత నెల 28న ప్రారంభమైన యుద్ధం నేటితో ఏడవ రోజుకు చేరుకున్నది. ఈ యుద్ధంలో అత్యధికంగా ఇరాన్‌లో చిన్నారులు చనిపోయినట్లు తెలిపింది. ఇరాన్‌లో 181 మంది, లెబనాన్‌లో 7గురు, ఇజ్రాయెల్‌లో ముగ్గురు, కువైట్‌లో ఒకరు మృతి చెందినట్లు వెల్లడించింది. యుద్ధాలను పిల్లలు ప్రారంభించరని కానీ వారు కూడా మూల్యం చెల్లించుకుంటున్నారని పిల్లల హక్కులు, ఆరోగ్యం, విద్య, సంక్షేమం కోసం పనిచేసే ఈ ఐక్యరాజ్య సమితి ఏజెన్సీ ఆవేదన వ్యక్తం చేసింది. పశ్చిమాసియాలో సైనిక ఉద్రిక్తతలు ఇప్పటికే చిన్నారులపై ఆందోళనకర ప్రభావాన్ని చూపిందని పేర్కొంది. ఇజ్రాయెల్, అమెరికా సంయుక్త ఆపరేషన్‌లో మొదటి రోజు ఇరాన్‌లోని మినాబ్‌లో ఒక బాలికల పాఠశాలపై దాడి జరగగా, 160 మంది చిన్నారులు మృతి చెందినట్లు ఇస్లామిక్ రెవెల్యూషనరీ గార్డ్ కోర్ తెలిపింది.

## 16 ఏళ్ల లోపు పిల్లలకు సోషల్ మీడియా వినియోగంపై నిషేధం: కర్ణాటక ప్రభుత్వం నిర్ణయం

కర్ణాటక: కర్ణాటక ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకున్నది. 16 సంవత్సరాల లోపు పిల్లలు సోషల్ మీడియా వాడకంపై నిషేధం విధించింది. ఈ మేరకు బడ్జెట్ సమర్పణ సందర్భంగా కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అసెంబ్లీలో ప్రకటించారు. పిల్లలు మొబైల్ ఫోన్ వ్యసనం బారిన పడకుండా అడ్డుకోవడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. మొబైల్ ఫోన్‌లను ఎక్కువగా ఉపయోగించడం పిల్లల మానసిక, శారీరక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. మొబైల్ అతి వినియోగం వల్ల కంటిచూపు సమస్యలు, ఊబకాయం, నిద్రలేమి, ఏకాగ్రతలోపం తదితర సమస్యలు వస్తున్నాయి. 16 ఏళ్ల లోపు పిల్లలకు సోషల్ మీడియాపై నియంత్రణ అవసరమని నిపుణులు కూడా సూచిస్తున్నారు. ఈ క్రమంలో కర్ణాటక ప్రభుత్వం 16 ఏళ్ల లోపు పిల్లలకు సోషల్ మీడియాను నిషేధిస్తూ నిర్ణయం తీసుకుంది. ఇదిలా ఉండగా, కర్ణాటక అసెంబ్లీలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఆయన రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం ఇది 17వసారి. రాష్ట్రంలో ఎక్కువసార్లు బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన నేతగా ఆయన రికార్డు సొంతం చేసుకున్నారు. భారతదేశంలో అత్యధికసార్లు రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన నేతల జాబితాలో రెండవ స్థానంలో ఉన్నారు.

## ఇరాన్ విషయం పూర్తయ్యాక క్యూబా సంగతి చూస్తాం: ట్రంప్ హెచ్చరిక

ఢిల్లీ: మొదట ఇరాన్ విషయం తేల్చిన తర్వాత క్యూబాపై దృష్టి సారిస్తానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. 2025 మేజర్ లీగ్ సాకర్ ఛాంపియన్స్‌గా నిలిచిన ఇంటర్ మయామి జట్టుకు శ్వేతసౌధంలో ట్రంప్ ఘనంగా ఆతిథ్యం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం ఇరాన్ పని ముగించడాన్ని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఇజ్రాయెల్‌తో కలిసి అనుకున్న దానికంటే వేగంగానే తమ దళాలు ఇరాన్‌పై దాడులు కొనసాగిస్తున్నాయని అన్నారు. వరుస దాడుల వల్ల ఇరాన్ సైనిక సామర్థ్యాలు కూడా భారీగా క్షీణించాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఇజ్రాయెల్, అమెరికాకు ఉన్నట్లు ఇరాన్‌కు సమర్థవంత వైమానిక దళం లేదని అన్నారు. ఇప్పటికే ఇరాన్ నావికా దళాన్ని నాశనం చేశామని అన్నారు. మూడు రోజుల్లో 24 ఇరాన్ నౌకలను తుడిచి పెట్టడంతో ఇరాన్ అధికారులు కాళ్ల బేరానికి వచ్చారని అన్నారు. అణు ఒప్పందంపై చర్చలు జరపడానికి సిద్ధంగా ఉన్నట్లు వారు తమతో చెప్పారని వెల్లడించారు. వారి విజ్ఞప్తిని తోసిపుచ్చామని, ఇప్పటికే ఆలస్యమైందని వారికి స్పష్టం చేసినట్లు ట్రంప్ తెలిపారు. టెహ్రాన్ రాజకీయ భవిష్యత్తును పునర్నిర్మించడానికి ఇరాన్ దౌత్యవేత్తలు తమకు సహకరించాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో తమతో ఒప్పందం కోసం క్యూబా కూడా వేచిచూస్తోందని ట్రంప్ తెలిపారు. కానీ ఆ దేశ ప్రభుత్వం అమెరికా జాతీయ భద్రతకు, విదేశాంగ విధానానికి తీవ్రమైన ముప్పుగా మారిందని పేర్కొన్నారు. ఇరాన్ పని ముగిసిన తర్వాత క్యూబా సంగతి చూస్తామని అన్నారు. అయితే అది ఎప్పుడనేది ఇప్పుడే చెప్పలేమని వ్యాఖ్యానించారు. పశ్చిమాసియాలో తమ ఆపరేషన్ ముగిసిన తర్వాత అమెరికా విదేశాంగ విధాన ప్రాధాన్యతలలో పలు మార్పులు చోటు చేసుకుంటాయని అన్నారు.


## బొత్సకు మళ్లీ అస్వస్థత... పరిస్థితి గమనించి సూచన చేసిన పయ్యావుల

అమరావతి: వైసీపీ సీనియర్ నేత, శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు బొత్స సత్యనారాయణ మరోసారి అస్వస్థతకు గురయ్యారు. శాసనమండలిలో జరుగుతున్న చర్చలో భాగంగా ఆయన మాట్లాడుతుండగా అస్వస్థతకు లోనయ్యారు. సభలో ప్రసంగిస్తున్న సమయంలో బొత్స తీవ్రంగా ఇబ్బంది పడటాన్ని గమనించిన మంత్రి పయ్యావుల కేశవ్ వెంటనే స్పందించారు. బొత్స ఇబ్బందిని గుర్తించిన మంత్రి పయ్యావుల.. ప్రసంగాన్ని కాసేపు నిలిపివేసి, కూర్చుని విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. ఈ క్రమంలోనే అసెంబ్లీ అధికారులు వెంటనే వైద్యులను మండలికి పిలిపించారు. అక్కడికి చేరుకున్న వైద్య బృందం అసెంబ్లీ ఆవరణలోని డిస్పెన్సరీలో బొత్సకు పలు రకాల పరీక్షలు నిర్వహించింది. రక్తపోటు (బీపీ)లో హెచ్చుతగ్గుల కారణంగానే బొత్స అస్వస్థతకు గురయ్యారని డాక్టర్లు తెలిపారు. ప్రస్తుతం ఆయనకు విశ్రాంతి చాలా అవసరమని వైద్యులు స్పష్టం చేశారు. అస్వస్థత నేపథ్యంలో అసెంబ్లీ వైద్యులు.. బొత్సకు రెగ్యులర్ గా చికిత్స అందించే స్పెషలిస్ట్ డాక్టర్లతోనూ మాట్లాడారు. ప్రస్తుతం బొత్స ఆరోగ్యం నిలకడగానే ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు. అయితే ముందస్తు జాగ్రత్తగా, మెరుగైన వైద్య చికిత్స కోసం బొత్సను హైదరాబాద్ కు తరలించే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. ఇటీవలే బొత్స అనారోగ్య సమస్యలతో హైదరాబాదులోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందిన విషయం తెలిసిందే.

## ఇది ఉత్తి దండగ ప్రచార పర్వం తప్ప మరొకటి కాదు
### కాంగ్రెస్ ప్రభుత్వ 99 రోజుల ప్రణాళికపై హరీశ్ రావు విమర్శలు

హైదరాబాద్: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక'పై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రభుత్వం తాజాగా ప్రకటించిన 99 రోజుల యాక్షన్ ప్లాన్ కేవలం ఉత్తి దండగ ప్రచార పర్వమని, ఇది ప్రజలను మభ్యపెట్టే మరో నాటకమని ఆయన ఎద్దేవా చేశారు. దాదాపు 800 రోజుల పాలనలో (రెండున్నరేళ్లు) చేసిందేమీ లేక, ఇప్పుడు ప్రజల దృష్టిని మరల్చేందుకే రేవంత్ రెడ్డి సర్కార్ ఈ కొత్త డ్రామాకు తెరతీసిందని ఆరోపించారు. గతంలో రెండుసార్లు నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభల్లో ప్రజల నుంచి స్వీకరించిన లక్షలాది దరఖాస్తులు పరిష్కారానికి నోచుకోక ఇంకా చెత్తబుట్టల్లోనే మగ్గుతున్నాయని హరీశ్ రావు విమర్శించారు. ఆ దరఖాస్తులకే దిక్కులేదని, ఇప్పుడు మళ్లీ పది వారాల పాటు పది రకాల కార్యక్రమాలంటూ ప్రజలను మోసం చేయడం సిగ్గుచేటన్నారు. అమలుకు నోచుకోని ఆరు గ్యారెంటీలు, పాలనా వైఫల్యాలు, కోట్లు కొల్లగొట్టేందుకు చేసిన స్కాముల నుంచి తప్పించుకునేందుకే ఈ 'డైవర్షన్ ప్లాన్' రచించారని మండిపడ్డారు. మీ పాలనలో సగం కాలం పూర్తయినా ఇంకా ఎన్ని రోజులు ప్రచారాలతో నెట్టుకొస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్రంలో రైతుల దయనీయ స్థితిని ప్రస్తావిస్తూ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. పంట కోతల సమయం వచ్చినా ఈ సీజన్ రైతు భరోసా ఇవ్వలేదని, గత సీజన్ పంట బోనస్ ఎగ్గొట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం యూరియా కూడా సరఫరా చేయలేక అన్నదాతలను నడిరోడ్డు మీదకు ఈడ్చారని, నమ్మించి గొంతుకోసిన ఈ మోసాల గురించి ఇప్పుడు గ్రామసభల్లో రైతులకు ఏం సమాధానం చెబుతారని నిలదీశారు. అలాగే యువతకు మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి మోసం చేశారని, జాబ్ క్యాలెండర్‌ను 'జాబ్ లెస్' క్యాలెండర్‌గా మార్చేశారని దుయ్యబట్టారు. మూసీ సుందరీకరణ పేరుతో లూటీకి ప్రాధాన్యత ఇస్తూ, నోటిఫికేషన్లను గాలికి వదిలేశారని విమర్శించారు. రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు మూలనపడ్డాయని, ఇప్పుడు నైపుణ్య శిక్షణ అంటూ కొత్త పాట పాడుతున్నారని ఎద్దేవా చేశారు. ఆరోగ్యం, విద్య, గ్రామీణాభివృద్ధి అంటూ ప్రభుత్వం పేర్లు గొప్పగా చెబుతున్నా.. వాస్తవానికి ఆసుపత్రుల్లో మందులు లేక, బడుల్లో వసతులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని హరీశ్ రావు గుర్తుచేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పెండింగ్ ఫైళ్లను క్లియర్ చేయడం, పారిశుధ్యం నిర్వహించడం కనీస బాధ్యత అని, దానిని కూడా ఒక ఈవెంట్‌లా మార్చుకోవడం, గొప్పగా చెప్పుకోవడం ఈ ప్రభుత్వానికే చెల్లిందన్నారు. సోలార్ విద్యుత్, పర్యావరణం, డ్రగ్స్ నియంత్రణ వంటి అంశాలన్నీ కేవలం పత్రికల్లో పబ్లిసిటీ కోసమే తప్ప, ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని స్పష్టం చేశారు. పాలనను గాలికి వదిలి పబ్లిసిటీ గారడీలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీసేందుకు గ్రామ గ్రామాన ప్రజలు సిద్ధంగా ఉన్నారని హరీశ్ రావు హెచ్చరించారు.

# రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి లేఖ



హైదరాబాద్: అంబర్‌పేట ఫ్లై ఓవర్ కింద సర్వీస్ రోడ్డు నిర్మాణంలో ఎదురవుతున్న అడ్డంకులను తొలగించాలని కోరుతూ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు. గత ఏడాది మే నెలలోనే ఈ ఫ్లై ఓవర్‌ను కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ప్రారంభించినప్పటికీ, కింద సర్వీస్ రోడ్డు పూర్తికాకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కిషన్ రెడ్డి తన లేఖలో ఆవేదన వ్యక్తం చేశారు. ఫ్లై ఓవర్ నిర్మాణం పూర్తయినా, భూసేకరణలో జాప్యం కారణంగా సర్వీస్ రోడ్డు పనులు నిలిచిపోయాయని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. భూసేకరణకు సంబంధించి రూ. 2.54 కోట్ల పరిహారం ప్రభుత్వం చెల్లించినప్పటికీ, కొన్ని శక్తులు అడ్డుతగులుతున్నాయని తెలిపారు. తెలంగాణలో 2014 నుం ఇప్పటి వరకు 2,800 కిలోమీటర్ల జాతీయ రహదారులను నిర్మించామని... అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని తెలిపారు. రేవంత్‌రెడ్డి వ్యక్తిగతంగా చొరవ చూపి, జీహెచ్ఎంసీ, ఆర్అండ్‌బీ అధికారుల ద్వారా ఈ సమస్యను త్వరగా పరిష్కరించాలని కోరారు.

### నేడు ఢిల్లీలో 110 దేశాల
# ప్రతినిధులతో సదస్సు...
### ఏపీ బ్రాండ్ ఇమేజ్‌పై సీఎం చంద్రబాబు ప్రజెంటేషన్

అమరావతి: ప్రపంచ వేదికపై ఆంధ్రప్రదేశ్ కీర్తిని మరోసారి చాటేందుకు, రాష్ట్రంలో అమలు చేస్తున్న వినూత్న పాలనా విధానాలను అంతర్జాతీయ సమాజానికి వివరించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు సిద్ధమయ్యారు. దేశ రాజధాని ఢిల్లీ వేదికగా జరగనున్న అత్యంత ప్రతిష్టాత్మక 'రైసినా డైలాగ్ 2026' సదస్సుకు ఆయన శనివారం హాజరుకానున్నారు. భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ, అబ్జర్వర్ రీసెర్చ్ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ అంతర్జాతీయ సదస్సులో సీఎం పాల్గొని, 'సాంకేతికత - సుపరిపాలన', భవిష్యత్ సవాళ్లు అనే అంశాలపై కీలక ఉపన్యాసం చేయనున్నారు.

ప్రపంచం దృష్టిని ఆకర్షించే వేదిక

ప్రపంచ రాజకీయాలు, అంతర్జాతీయంగా మారుతున్న ఆర్థిక వ్యవస్థపై చర్చించేందుకు అత్యున్నత వేదికగా 'రైసినా డైలాగ్'కు గొప్ప పేరుంది. 2016 నుంచి ఏటా నిర్వహిస్తున్న ఈ సదస్సు.. అంతర్జాతీయంగా ప్రసిద్ధి చెందిన 'మ్యూనిచ్ సెక్యూరిటీ కాన్ఫరెన్స్' తరహాలో అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈసారి జరుగుతున్న 11వ ఎడిషన్ సదస్సులో దాదాపు 110 దేశాలకు చెందిన 2,700 మంది ప్రతినిధులు పాల్గొంటుండటం విశేషం. వివిధ దేశాల అధినేతలు, మంత్రులు, అత్యున్నత సైనిక అధికారులు, విధానకర్తలు, మేధావులు ఒకే వేదికపై గ్లోబల్ వ్యూహాలను చర్చించనున్నారు. ఈ ఏడాది ఈ సదస్సును సంస్కార, అన్వేషణ, సమన్వయం, పురోగతి అనే ఆసక్తికరమైన థీమ్‌తో నిర్వహిస్తున్నారు. ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్ ఈ సదస్సులో ప్రధాన ఉపన్యాసం చేయనున్నారు.

సీఎం పర్యటన వివరాలు

ఈ ప్రతిష్మాత్మక కార్యక్రమంలో పాల్గొనేందుకు సీఎం చంద్రబాబు రేపు (మార్చి 7) ఉదయం 10.50 గంటలకు విజయవాడ నుంచి విమానంలో ఢిల్లీకి బయల్దేరి వెళ్లనున్నారు. మధ్యాహ్నం 2 గంటలకు ఢిల్లీలోని తాజ్ ప్యాలెస్ వేదికగా జరిగే 'రైసినా డైలాగ్ 2026' సెషన్‌లో పాల్గొంటారు. సదస్సు ముగిసిన అనంతరం ఆయన తిరిగి అమరావతికి పయనమవుతారు.

ఏపీ బ్రాండ్ ఇమేజ్ పెంచేలా ప్రసంగం

దేశంలోనే అభివృద్ధి పథాన నడుస్తున్న రాష్ట్రంగా ఏపీలో అమలు చేస్తున్న సుపరిపాలన, డిజిటల్ విప్లవం గురించి ముఖ్యమంత్రి తన ప్రసంగంలో సవివరంగా చెప్పనున్నారు. ప్రధానంగా రియల్ టైమ్ గవర్నెన్స్, డేటా ఆధారిత నిర్ణయాల ద్వారా సామాన్య ప్రజలకు పౌరసేవలను ఎంత వేగంగా, పారదర్శకంగా అందిస్తున్నారో వివరించనున్నారు. పాలనకు సాంకేతికతను జోడించి ఆర్థిక వృద్ధిని వేగవంతం చేయడం, సంపద సృష్టి, 'స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్' వంటి అంశాలపై తన సుదీర్ఘ అనుభవాలను అంతర్జాతీయ ప్రతినిధులతో పంచుకోనున్నారు. అంతేకాకుండా, ఆంధ్రప్రదేశ్‌ను అంతర్జాతీయ ఆవిష్కరణల కేంద్రంగా, అడ్వాన్స్‌డ్ మాన్యుఫాక్చరింగ్ డెస్టినేషన్‌గా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న దార్శనిక నిర్ణయాలను ప్రపంచ దేశాల ముందు ఉంచనున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఎకోసిస్టమ్, భారీ డేటా సెంటర్లు, క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ, నెక్స్ట్ జనరేషన్ టెక్నాలజీ కారిడార్ల ఏర్పాటుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను సీఎం వివరించనున్నారు. పెట్టుబడులకు స్వర్గధామంగా ఏపీని మార్చేందుకు చేస్తున్న కృషిని, భవిష్యత్ ప్రణాళికలను ఈ వేదిక ద్వారా ప్రపంచానికి తెలియజేయనున్నారు.

### ఏపీలో 13 ఏళ్ల లోపు పిల్లలకు
# సోషల్ మీడియా నిషేధం

మొదటి పేజి తరువాయి

రాబోయే 90 రోజుల్లోగా దీనికి సంబంధించి కఠినమైన చర్యలు తీసుకుంటామని సీఎం స్పష్టం చేశారు. ఇక 13 నుంచి 16 ఏళ్ల వయసున్న పిల్లల విషయంలో ఎటువంటి ఆంక్షలు విధించాలనే దానిపై ప్రభుత్వం చర్చిస్తోందని చంద్రబాబు తెలిపారు. దీనిపై అందరితో చర్చించి, ఏకాభిప్రాయం కుదిరిన తర్వాతే తుది నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. యాదృచ్ఛికంగా, కర్ణాటకలోనూ 16 ఏళ్లలోపు వారికి సోషల్ మీడియాను నిషేధిస్తున్నట్లు ఆ రాష్ట్ర సీఎం సిద్ధరామయ్య ఇదే రోజు ప్రకటించడం గమనార్హం. పాఠశాల విద్యార్థులను సోషల్ మీడియాకు దూరంగా ఉంచేలా చట్టం తెచ్చే ఆలోచనలో ప్రభుత్వం ఉందని గత నెలలో హోంమంత్రి వంగలపూడి అనిత అసెంబ్లీకి తెలిపారు. దీనిపై మంత్రివర్గ ఉపసంఘం ఇప్పటికే రెండుసార్లు భేటీ అయ్యి, తమిళనాడు, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో అమలవుతున్న విధానాలను పరిశీలించింది. సోషల్ మీడియా మితిమీరిన వినియోగం వల్ల పిల్లల ఏకాగ్రత దెబ్బతింటోందని, వారి చదువుపై తీవ్ర ప్రభావం పడుతోందని ఐటీ మంత్రి నారా లోకేష్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్య పరిష్కారానికి అంతర్జాతీయ విధానాలను పరిశీలించేందుకు మెటా, గూగుల్, ఎక్స్ వంటి దిగ్గజ సంస్థలతో చర్చలు జరపనున్నట్లు లోకేష్ గతంలోనే తెలిపారు. మహిళలు, పిల్లలకు సోషల్ మీడియాను సురక్షితమైన వేదికగా మార్చడమే తమ లక్ష్యమన్నారు. మరోవైపు, వయసు ఆధారంగా సోషల్ మీడియా నియంత్రణపై జాతీయ విధానం తేవాలని కోరుతూ టీడీపీ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ఇటీవల కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్‌కు వినతిపత్రం సమర్పించారు.

### కొన్ని దేశాలు మధ్యవర్తిత్వానికి
# ప్రయత్నిస్తున్నాయి

మొదటి పేజి తరువాయి

అని ఆయన ప్రకటించారు. ప్రాంతీయ శాంతికి తాము కట్టుబడి ఉన్నామని, అయితే ఇరాన్ ప్రజల శక్తిని తక్కువగా అంచనా వేసిన వారికి ఈ మధ్యవర్తిత్వం సరైన సమాధానం కావాలని ఆయన 'ఎక్స్' వేదికగా స్పష్టం చేశారు. తమ దేశ గౌరవాన్ని, సార్వభౌమత్వాన్ని కాపాడుకునే విషయంలో వెనక్కి తగ్గేది లేదని ఆయన తేల్చిచెప్పారు.

కొనసాగుతున్న ఇరాన్ ప్రతీకారం

అధ్యక్షుడి ప్రకటన ఒకవైపు ఉండగా.. క్షేత్రస్థాయిలో ఇరాన్ దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. ఇజ్రాయెల్ లక్ష్యంగా ఇరాన్ తన అత్యంత శక్తివంతమైన 'ఖొర్రమ్‌షహర్-4' బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించిందని తస్నిమ్ వార్తా సంస్థ వెల్లడించింది. "ఆపరేషన్ ట్రూ ప్రామిస్-4"లో భాగంగా 22వ విడత దాడులు మొదలయ్యాయని, ఇవి నేరుగా ఇజ్రాయెల్ భూభాగంపై విరుచుకుపడుతున్నాయని ఇస్లామిక్ రెవెల్యూషన్ గార్డ్ కోర్ (ఐఆర్ జీసీ) తెలిపింది. మరోవైపు, లెబనాన్‌లోని సిడాన్ నగరంలో శుక్రవారం మధ్యాహ్నం ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడిలో ఓ నివాస భవనం దెబ్బతిన్నట్లు జిన్హువా వార్తా సంస్థ నివేదించింది.

### విరుచుకుపడుతున్న అమెరికా 'ఎపిక్ ఫ్యూరీ'

మరోవైపు, ఇరాన్ సైనిక సామర్థ్యాన్ని దెబ్బతీయడమే లక్ష్యంగా అమెరికా చేపట్టిన 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ'ని మరింత ఉధృతం చేస్తున్నట్లు అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ ప్రకటించారు. ఫ్లోరిడాలోని టాంపాలో ఉన్న సెంట్రల్ కమాండ్ ప్రధాన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. ఇరాన్ నావికాదళాన్ని, క్షిపణి కేంద్రాలను తమ దళాలు సమర్థంగా అడ్డుకున్నాయని తెలిపారు. "మేము ఈ పోరాటానికి సిద్ధంగా ఉన్నాం, విజయం సాధించే దిశగా వెళ్తున్నాం" అని ఆయన వ్యాఖ్యానించారు.

ఇరాన్‌కు భారీ నష్టం: అమెరికా ప్రకటన

ఈ ఆపరేషన్ ఆరో రోజుకు చేరుకుందని, ఇరాన్ మిలటరీ సామర్థ్యం గణనీయంగా తగ్గిందని అమెరికా సెంట్రల్ కమాండ్ చీఫ్ అడ్మిరల్ బ్రాడ్ కూపర్ వెల్లడించారు. గత 72 గంటల్లో టెహ్రాన్ పరిసరాల్లోని దాదాపు 200 లక్ష్యాలపై అమెరికా బాంబర్లు దాడులు చేశాయి. భూగర్భంలో దాచిన క్షిపణి లాంచర్లను ధ్వంసం చేసేందుకు బీ-2 బాంబర్ల ద్వారా 2000 పౌండ్ల బాంబులను జారవిడిచారు. ఇప్పటివరకు 30కి పైగా ఇరాన్ నౌకలను సముద్రంలో ముంచేశారు. ఇందులో రెండో ప్రపంచ యుద్ధ కాలం నాటి ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్ పరిమాణంలో ఉన్న ఓ భారీ డ్రోన్ క్యారియర్ షిప్ కూడా ఉందని, అది ప్రస్తుతం మండుతోందని కూపర్ తెలిపారు. అమెరికా దాడుల ఫలితంగా ఇరాన్ నుంచి వచ్చే బాలిస్టిక్ క్షిపణి దాడులు 90 శాతం, డ్రోన్ దాడులు 83 శాతం తగ్గుముఖం పట్టాయని ఆయన వివరించారు. ఇరాన్ స్పేస్ కమాండ్‌కు సంబంధించిన మౌలిక సదుపాయాలను కూడా దెబ్బతీశామన్నారు. కేవలం ఇరాన్ దగ్గర ఉన్న ఆయుధాలను ధ్వంసం చేయడమే కాకుండా.. భవిష్యత్తులో వారు తిరిగి కోలుకోలేనంతగా క్షిపణి తయారీ పరిశ్రమను నేలమట్టం చేయడమే తమ తదుపరి లక్ష్యమని అమెరికా స్పష్టం చేసింది.

# కలరి మార్షల్ ఆర్ట్ ను ప్రయత్నించిన రాహుల్ గాంధీ...

మొదటి పేజి తరువాయి

కలిసి ప్రయత్నించి అందరినీ ఆకట్టుకున్నారు. కాలేజీ విద్యార్థులతో రాహుల్ ముచ్చటిస్తుండగా, కలరి విద్యను ప్రయత్నించమని ఒక విద్యార్థి కోరారు. దీనికి రాహుల్ వెంటనే అంగీకరించి, విద్యార్థులతో కలిసి కొన్ని ప్రాథమిక కలరి కదలికలు చేశారు. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. కలరిపయట్టు ప్రపంచంలోనే అత్యంత పురాతనమైన మార్షల్ ఆర్ట్ అని, ఇది అన్ని యుద్ధ విద్యలకు 'తల్లి' వంటిదని అభివర్ణించారు. కేరళ సంప్రదాయాల్లో అపారమైన బలం, క్రమశిక్షణ, గ్రేస్ ఉన్నాయని ఆయన కొనియాడారు. కలరి అనేది శారీరక దృఢత్వం, ఫ్లెక్సిబిలిటీ, ఆత్మరక్షణల సమాహారమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కె.సి. వేణుగోపాల్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. అంతకుముందు, మహాత్మా గాంధీ, శ్రీనారాయణ గురు సమావేశమై వందేళ్లు పూర్తయిన సందర్భంగా జరిగిన శతాబ్ది ఉత్సవాల్లో రాహుల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయాలు, అంతర్జాతీయ సంబంధాలు ఆందోళనకర దిశలో సాగుతున్నాయని విమర్శించారు.

# ఈ నెలాఖరు నాటికి నక్సలిజం పీడ విరగడవుతుంది

మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఈ మార్చి నెలాఖరు నాటికి భారతదేశం మావోయిజం నుంచి పూర్తి విముక్తి పొందుతుందని ధీమా వ్యక్తం చేశారు. గతంలోనే నిర్ణయించుకున్న లక్ష్యం ప్రకారం, దేశాన్ని నక్సలిజం రహితంగా మార్చే ప్రక్రియ తుది దశకు చేరుకుందని ఆయన వివరించారు. ముఖ్యంగా ఒకప్పుడు మావోయిస్టులు కలలుగన్న 'తిరుపతి నుంచి పశుపతి' వరకు రెడ్ కారిడార్‌ను నిర్మించాలనే కలలను భద్రతా దళాలు పూర్తిగా నాశనం చేశాయని కొనియాడారు. నక్సలిజం పీడను వదిలించడంలో సీఆర్‌పీఎఫ్, కోబ్రా బెటాలియన్ల అసాధారణ కృషిని అమిత్ షా ప్రశంసించారు. భద్రతా దళాల పటిష్ట వ్యూహాల వల్ల నక్సల్స్ ప్రభావం ఇప్పుడు చాలా తక్కువ ప్రాంతాలకు, అది కూడా కొన్ని మారుమూల ప్రాంతాలకే పరిమితమైందని పేర్కొన్నారు. అభివృద్ధికి అడ్డుపడుతూ, పాఠశాలలు, ఆసుపత్రులను ధ్వంసం చేసే మావోయిస్టుల పట్ల ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడదని ఆయన హెచ్చరించారు. ఆయుధాలు పట్టి అమాయకులను పొట్టనబెట్టుకునే వారికి ఆయుధాలతోనే సమాధానం చెబుతామని హోం మంత్రి కఠిన హెచ్చరికలు జారీ చేశారు. మావోయిజం వల్ల దశాబ్దాలుగా వెనుకబడిన గిరిజన ప్రాంతాల్లో ఇప్పుడు అభివృద్ధి పరుగులు తీస్తోందని అమిత్ షా వివరించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ వంటి మారుమూల ప్రాంతాల్లో ఇప్పుడు రోడ్లు, విద్యుత్, మొబైల్ కనెక్టివిటీ వంటి మౌలిక సదుపాయాలు వేగంగా అందుబాటులోకి వస్తున్నాయని తెలిపారు. ఒకప్పుడు హింసకు నిలయంగా ఉన్న ఆ ప్రాంతాలు ఇప్పుడు అభివృద్ధికి చిహ్నాలుగా మారుతున్నాయని, గిరిజన బిడ్డలకు ఉపాధి, విద్యావకాశాలు కల్పించడమే తమ ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు.

## విపక్షం లేకున్నా ఐదు కోట్ల ప్రజల కోసమే చర్చలు

అమరావతి: గడచిన పదిహేను రోజులుగా ఆంధ్రప్రదేశ్ శాసనసభ వేదికగా కేవలం చట్టాలు చేయడం మాత్రమే కాకుండా, రాష్ట్రంలోని ఐదు కోట్ల మంది ప్రజల భవిష్యత్తుకు భరోసా ఇచ్చేలా అర్థవంతమైన చర్చలు జరిగాయని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. అసెంబ్లీ సమావేశాల ముగింపు సందర్భంగా సభలో ఆయన ప్రసంగిస్తూ.. ప్రత్యర్థి పార్టీ సభకు గైర్హాజరై ప్రజా సమస్యలను గాలికొదిలేసినప్పటికీ, తాము మాత్రం ప్రజల ఆకాంక్షలే అజెండాగా ముందుకు సాగామని తెలిపారు. భావితరాల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని కీలక నిర్ణయాలు తీసుకున్నామన్నారు. రాష్ట్ర విభజన కష్టాలకు తోడు, గత పాలకుల విధ్వంస పాలన వల్ల తీవ్రంగా నష్టపోయిన ఆంధ్రప్రదేశ్‌ను ఇప్పుడు ఇటుక ఇటుక పేర్చి పునర్నిర్మాణం చేసుకోవాల్సి వస్తోందని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్డీయే కూటమి పక్షాలన్నీ పూర్తి సఖ్యతతో ఉన్నాయని, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ప్రధాని నరేంద్ర మోదీ సంపూర్ణ సహకారంతో రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నామని వివరించారు. గత ఎన్నికల్లో కూటమి నిలబెట్టిన అభ్యర్థుల్లో 94 శాతం మందిని ప్రజలు గెలిపించారని, ఇది తమపై జనం పెట్టుకున్న నమ్మకానికి నిదర్శనమని చంద్రబాబు పేర్కొన్నారు. ఈ ఆర్థిక సంవత్సరానికి రూ.3.32 లక్షల కోట్లతో బడ్జెట్‌ను ప్రవేశపెట్టి, అభివృద్ధి, సంక్షేమాలను సమన్వయం చేస్తున్నామన్నారు. ప్రతిపక్షం తీరుపై సీఎం తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రతిపక్ష హోదా ఇస్తేనే సభకు వస్తామని చెప్పడం రాజ్యాంగ విరుద్ధమని, ప్రజలు ఓట్లు వేస్తేనే అధికారం లేదా ప్రతిపక్ష హోదా వస్తాయని హితవు పలికారు. బాధ్యత గల పార్టీగా సభకు వచ్చి ప్రజా సమస్యలపై మాట్లాడకుండా తప్పించుకు తిరుగుతున్నారని విమర్శించారు. గడచిన 20 నెలల పాలనలో ఎన్నో కష్టాలను అధిగమించామని, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ 'సూపర్ సిక్స్' హామీలను అమలు చేసి సూపర్ హిట్ చేశామని సగర్వంగా ప్రకటించారు. రాష్ట్రాన్ని సంక్షోభం నుంచి సంక్షేమం వైపు, విధ్వంసం నుంచి వికాసం వైపు నడిపిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం కేంద్ర నిధులను, పథకాలను నిర్వీర్యం చేసిందని చంద్రబాబు ధ్వజమెత్తారు. 92 కేంద్ర ప్రాయోజిత పథకాల్లో 85 పథకాలు నిధుల మళ్లింపు వల్ల నిర్వీర్యం అయిపోయాయని గణాంకాలతో సహా వివరించారు. ముఖ్యంగా 'జల్ జీవన్ మిషన్' కింద రాష్ట్రానికి రూ.85 వేల కోట్లు రావాల్సి ఉండగా, గత పాలకులు కేవలం రూ.25 వేల కోట్లకే ప్రతిపాదనలు పంపి, చివరకు రూ.2500 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఈ పథకానికి జీవం పోశామని, ఇంటింటికీ కుళాయి ద్వారా నీరందించేందుకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీసుకుంటున్న చొరవ అభినందనీయమని కొనియాడారు. ప్రజలకు సుపరిపాలన అందించేందుకు తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.


### జగన్ హయాంలో ఆర్థిక విధ్వంసం వల్ల రాష్ట్రం
# 30 ఏళ్లు వెనక్కి వెళ్లింది: పవన్ కల్యాణ్

అమరావతి: ఆంధ్రప్రదేశ్ శాసనసభలో బడ్జెట్, ద్రవ్య వినిమయ బిల్లుపై జరిగిన చర్చలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రసంగిస్తూ గత వైసీపీ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. జగన్ పాలనలో జరిగిన 'ఆర్థిక విధ్వంసం' కారణంగా రాష్ట్రం దాదాపు 30 ఏళ్లు వెనక్కి వెళ్లిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన రూ.3.32 లక్షల కోట్ల బడ్జెట్, ఐదు కోట్ల ఆంధ్రుల ఆకాంక్షలకు ప్రతిరూపమని ఆయన కొనియాడారు. ఇన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా, సామాజిక భద్రతా పెన్షన్ల కోసమే రూ. 33 వేల కోట్లు కేటాయించడం సీఎం చంద్రబాబు సాహసోపేతమైన నిర్ణయమని ప్రశంసించారు. గత ప్రభుత్వ హయాంలో అనాలోచిత విద్యుత్ కొనుగోళ్ల వల్ల డిస్కంలకు రూ. 12,250 కోట్ల నష్టం వాటిల్లిందని, విద్యుత్ సంస్థలు రూ. 1.29 లక్షల కోట్ల నష్టాల్లో కూరుకుపోయాయని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం వచ్చాక 'ట్రూడౌన్' పేరిట ఛార్జీలు తగ్గించి ప్రజలకు ఉపశమనం కలిగించామని పవన్ చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వం రూ. 9 లక్షల కోట్ల అప్పులను, రూ. 35 వేల కోట్ల పెండింగ్ బిల్లులను వదిలి వెళ్లిందని విమర్శించారు. ఇందులో ఇప్పటికే రూ. 25 వేల కోట్ల బకాయిలను తమ ప్రభుత్వం చెల్లించిందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం రాష్ట్ర వాటా నిధులు ఇవ్వకపోవడం వల్ల రూ. 8,700 కోట్ల కేంద్ర నిధులు నిరుపయోగమయ్యాయని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం రూ. 7 వేల కోట్లు కేటాయించి ఇంటింటికీ మంచినీరు అందించే ప్రాజెక్టును వేగవంతం చేస్తోందని వివరించారు. "నేను నాటిన చెట్ల ఫలాలు నా కోసం కాదు.. భావితరాల కోసం" అన్న రవీంద్రనాథ్ ఠాగూర్ సూక్తిని ఉటంకిస్తూ, బడ్జెట్‌లో భావితరాల బాగు కోసం సీఎం చంద్రబాబు మంచి నిర్ణయాలు తీసుకున్నారని కొనియాడారు.

# కేరళలో ఎన్నికల ప్రచారం కోసం రేవంత్ సర్కార్ వందల కోట్లు తగలేస్తోంది

హైదరాబాద్: తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్ర ఖజానా ఖాళీ అయిందని సాకులు చెబుతూ, కేరళ ఎన్నికల ప్రచారం కోసం వందల కోట్ల రూపాయిల తెలంగాణ ప్రజాధనాన్ని అడ్వర్టైజ్‌మెంట్ల రూపంలో తగలేస్తున్నారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ఖజానా ఒక 'ఏటీఎం'లా మారిందని దుయ్యబట్టారు. మహాలక్ష్మి పథకం కింద రూ. 2,500, తులం బంగారం, స్కూటీల హామీలను విస్మరించి, కేరళ పత్రికల్లో మాత్రం మహిళలను కోటీశ్వరులను చేశామని దొంగ ప్రచారం చేసుకుంటున్నారని హరీశ్ విమర్శించారు. ఏటా 2 లక్షల ఉద్యోగాల హామీ నెరవేర్చకపోగా, నోటిఫికేషన్ల కోసం అడిగే విద్యార్థులపై లాఠీఛార్జ్ చేయిస్తున్నారని మండిపడ్డారు. ఇక్కడ వృద్ధులకు రూ. 4,000 పెన్షన్ ఇవ్వడానికి చేతులు రాని రేవంత్ రెడ్డికి... కేరళలో ఫుల్ పేజీ యాడ్స్ ఇవ్వడానికి కోట్లు ఎక్కడివని ప్రశ్నించారు. అబద్ధపు ప్రచారాల కోసం ఖర్చు చేసిన ప్రజాధనాన్ని కాంగ్రెస్ పార్టీ తిరిగి ప్రభుత్వానికి చెల్లించాలని డిమాండ్ చేశారు. రెండు లక్షల రుణమాఫీకి కొర్రీలు పెట్టారని, రైతుబంధు ఆపేశారని, వరికి రూ. 500 బోనస్ ఇవ్వకుండా రైతుల పొట్టగొట్టారని ఆరోపించారు.

### తెలంగాణలో ముందుగానే ముదిరిన ఎండలు..
# ఆరు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ



హైదరాబాద్: తెలంగాణలో వేసవి తన ప్రతాపాన్ని ముందుగానే చూపిస్తోంది. మార్చి నెల ప్రారంభంలోనే సూర్యుడు భగభగ మండుతూ ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాడు. సాధారణంగా మార్చి మూడో వారం తర్వాత పెరిగే ఎండల తీవ్రత, ఈసారి ఫిబ్రవరి రెండో వారం నుంచే మొదలైంది. ఈ ఏడాదిలో తొలిసారిగా నిన్న ములుగు జిల్లా మంగపేటలో గరిష్ఠంగా 39 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. ఆదిలాబాద్ అర్బన్, ధర్మపురి, ఖమ్మం అర్బన్‌లలోనూ 38.9 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. గత రెండ్రోజులుగా రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో సాధారణం కన్నా 2.2 డిగ్రీల అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని అధికారులు తెలిపారు.

ఈ నేపథ్యంలో వాతావరణ శాఖ రాబోయే రోజులకు సంబంధించి కీలక హెచ్చరికలు జారీ చేసింది. ఇవాళ రాష్ట్రంలోని 6 జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల సెల్సియస్ దాటే అవకాశం ఉందని అంచనా వేసింది. దీంతో భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ అయ్యాయి. మిగిలిన 27 జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు ప్రకటించారు. ఈ వారంలో చాలా జిల్లాల్లో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 1 నుంచి 1.5 డిగ్రీలు అధికంగా నమోదయ్యే అవకాశం ఉందని నిపుణులు పేర్కొన్నారు.

ఉత్తర భారతదేశం నుంచి తెలంగాణ వైపు పొడి, వేడి గాలులు వీస్తుండటమే ఈ తీవ్రతకు ప్రధాన కారణమని వాతావరణ నిపుణులు విశ్లేషిస్తున్నారు. గాలిలో తేమ శాతం తక్కువగా ఉండటంతో ఉష్ణోగ్రతలు అనూహ్యంగా పెరుగుతున్నాయని తెలిపారు. ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా మధ్యాహ్నం పూట అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లకూడదని హెచ్చరిస్తున్నారు.

శరీరం డీహైడ్రేట్ కాకుండా నీరు, పండ్ల రసాలు ఎక్కువగా తీసుకోవాలని చెబుతున్నారు. వృద్ధులు, చిన్నారులు, గర్భిణులు, అనారోగ్యంతో బాధపడేవారు వడదెబ్బ బారిన పడే ప్రమాదం ఎక్కువగా ఉన్నందున, వారు మరింత జాగ్రత్తగా చల్లని ప్రదేశాల్లో ఉండాలని సూచించారు.

## - జర్నలిస్టుల అక్రిడేషన్ సమస్యలు పరిష్కరించండి

**- టి యు డబ్ల్యూ జే (ఐ జే యు) ఆధ్వర్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం**

**- జర్నలిస్టులకు జరుగుతున్న నష్టాన్ని వివరించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోల రామనారాయణ**

**-- సమాచార శాఖ కమిషనర్ తో చర్చించి పరిష్కరిస్తానని హామీ**



ఖమ్మం, నేటి శుభోదయ ::: జర్నలిస్టుల అక్రిడేషన్ మంజూరు విషయంలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని, అక్రిడేషన్ల జీవో లో ఉన్న ఇబ్బందులు సవరించాలని టి యు డబ్ల్యూ జే (ఐ జే యు) జర్నలిస్టు యూనియన్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి యూనియన్ నేతలు వినతి పత్రం అందజేసి సమస్యలు వివరించారు. శుక్రవారం ఖమ్మం కలెక్టరేట్లో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోల రామనారాయణ, రాష్ట్ర కమిటీ సభ్యులు మాటేటి వేణుగోపాల్, జాతీయ కౌన్సిల్ సభ్యులు నలజాల వెంకటరావు, మాజీ జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి మైస పాపారావు, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా కార్యదర్శి పి.మహేందర్, జిల్లా జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు తదితరులు మంత్రిని కలిసి సమస్యలను వివరించారు. ప్రధానమైన ఎనిమిది డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. సమాచార శాఖ కమిషనర్ తో చర్చించి జర్నలిస్టులకు ఇబ్బందులు లేకుండా అక్రిడేషన్లు మంజూరు చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఖమ్మం నగర కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు చెరుకుపల్లి శ్రీనివాస్, నంచర్ల జనార్ధన చారి, జిల్లా ఉపాధ్యక్షులు మొయినుద్దీన్, జిల్లా నాయకులు ఏలూరి వేణుగోపాలరావు, పసుపులేటి సత్యనారాయణ, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నామా పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## - ముంబయిలో సచిన్ టెండూల్కర్ కుమారుడి వివాహ వేడుకకు హాజరైన మంత్రి లోకేష్, బ్రాహ్మణి దంపతులు



ముంబయి, నేటి శుభోదయ ::: క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ కుమారుడి వివాహ వేడుకకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్, బ్రాహ్మణి దంపతులు హాజరయ్యారు. శుక్రవారం ముంబయి చేరుకున్న మంత్రి లోకేష్ దంపతులు అక్కడ సెంయింట్ రెజిస్ హోటల్ లో జరిగిన సచిన్ టెండూల్కర్ కుమారుడి వివాహ మహోత్సవంలో పాల్గొన్నారు. సచిన్ టెండూల్కర్ కుటుంబం మంత్రి లోకేష్ దంపతులకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నూతన వధూవరులు అర్జున్ టెండూల్కర్, సానియా చందోక్ లను ఆశీర్వదించారు. వారికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకకు దేశవ్యాప్తంగా పలువురు ప్రముఖులు తరలివచ్చారు.



## -- నేడు ఏలూరులో కోకో రైతుల రాష్ట్ర సమావేశం

ఏలూరు, నేటి శుభోదయ ::: ఈనెల 7న శనివారం మధ్యాహ్నం 3గంటలకు ఏలూరు, పవరుపేట లోని గాంధీ నగర్ అన్నే భవనంలో కోకో రైతుల సంఘం రాష్ట్ర సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బొల్లు రామకృష్ణ, కె. శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని కోకో సాగు చేసే అన్ని జిల్లాల నుండి కోకో రైతుల సంఘం ప్రతినిధులు పాల్గొనవలసిందిగా కోరారు. కోకో గింజల ధర తగ్గించి వేయడం, కోకో గింజలు కొనుగోలు సక్రమంగా చేయకపోవడం, తెగుళ్లతో దిగుబడి తగ్గిపోవడం వంటి అంశాలపై ఈసమావేశంలో చర్చ జరుగుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు ధరల పాలసీ ప్రకటించలేదని, ధర నిర్ణయం కాకపోవడంతో కంపెనీలు ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తున్నాయని, ఫలితంగా రైతులు నష్టపోతున్నారని ఆందోళన చేశారు. ఈ పరిస్థితులలో కోకో గింజలు కొనుగోలు ధర సమస్యలపై సమావేశంలో భవిష్యత్ కార్యాచరణ నిర్ణయిస్తామని తెలియజేశారు. కోకో రైతుల సంఘం రాష్ట్ర సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## దుర్గి ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహాన్ని సందర్శించి సంతృప్తి

**వ్యక్తం చేసిన పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ కుక్కమూడి ప్రసాద్**






నేటి శుభోదయ06 పల్నాడు జిల్లా దుర్గి :పల్నాడు జిల్లా దుర్గి మండలం దుర్గిలోని ప్రభుత్వ బిసి బాలుర వసతి గృహాన్నిశుక్రవారం పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ కుక్కమూడి ప్రసాద్ ఏపీ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర అధ్యక్షులు గురజాల అప్పారావు సందర్శించి అక్కడ విద్యార్థులతో,వంట వారితో,వాచ్ మెన్ తో మాట్లాడి మెనూ గురించి ఎంక్వయిరీ చేసి, మెనూ పాటిస్తున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులు పడుకుంటున్న రూమ్స్, వంటగది,కరెంట్ ఫ్యాన్లు,బాత్రూమ్స్ లెట్రిన్స్,వాటర్ సప్లై పరిశుభ్రత,అన్నింటిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమయంలో విద్యార్థుల తో పాటు, వసతి గృహం సిబ్బంది కుక్,కమాటి,వాచ్ మెన్ ఉన్నారు.

## - నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



హైదరాబాద్ , నేటి శుభోదయ :::ఇటీవలే ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కుమారుడి వివాహ అత్యంత వైభవంగా వేడుక జరిగింది. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం అందుబాటులో లేకపోవడం వల్ల శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, నందిని లను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలసిన, నూతన వధూవరులైన సూర్య విక్రమాదిత్య, సాక్షి లను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో పాటు పార్లమెంటు సభ్యులు కొండ విశ్వేశ్వర రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మినారాయణ తదితరులు ఉన్నారు.

# - ప్రజాపాలన - ప్రగతికి సరికొత్త బాట

**- 99 రోజుల కార్యాచరణతో సత్ఫలితాలు సాధించాలి - రెవెన్యూ - అటవీ భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం**

**- ఉమ్మడి ఖమ్మం జిల్లా సమీక్షలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



ఖమ్మం, నేటి శుభోదయ :: ప్రజలకు మేలైన పాలన అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' 99 రోజుల ప్రత్యేక కార్యాచరణను విజయవంతం చేయాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం ఖమ్మం ఐడీఓసీ సమావేశ మందిరంలో జిల్లా ఇన్-ఛార్జ్ మంత్రి వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని దిశానిర్దేశం చేశారు.

### సాంకేతిక లోపాలు సరిదిద్ది, బాధ్యతను నిర్ధారించాలి

మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో గతంలో చేపట్టిన డ్రైనేజీ నిర్మాణాల్లో చోటుచేసుకున్న లోపాలపై మంత్రి సుదీర్ఘంగా చర్చించారు. కొన్ని ప్రాంతాల్లో సరైన లెవల్స్ లేకపోవడం వల్ల మురుగునీరు నిలిచిపోయి ప్రజల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంజనీరింగ్ విభాగం అధికారులు ప్రత్యేకంగా సమావేశమై, ఎక్కడైతే నీరు ఆగుతుందో ఆ ప్రాంతాలను గుర్తించి తక్షణమే సరిచేయాలని ఆదేశించారు.




అవసరమైతే లోపభూయిష్టమైన నిర్మాణాలను తొలగించి, కొత్తగా నిర్మించాలని సూచించారు. ఏ అధికారి హయాంలో ఈ పొరపాట్లు జరిగాయో రికార్డుల్లో నమోదు చేసి, వారిని బాధ్యులను చేయాల్సిన అవసరం ఉందని కలెక్టర్లకు స్పష్టం చేశారు.

### అటవీ - రెవెన్యూ సరిహద్దు వివాదాలకు ముగింపు

ఉమ్మడి జిల్లాలో ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న అటవీ, రెవెన్యూ భూముల వివాదాలను పరిష్కరించేందుకు ఈ 99 రోజుల ప్రణాళికను వేదికగా చేసుకోవాలని మంత్రి సూచించారు. కొత్తగూడెం, సత్తుపల్లి, ఇల్లెందు, వైరా వంటి నియోజకవర్గాల్లోని పలు గ్రామాల్లో ఈ సమస్య తీవ్రంగా ఉందని, దీనివల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. కలెక్టర్లు, డి.ఎఫ్.ఓలు, రెవెన్యూ యంత్రాంగం ఉమ్మడిగా క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి, సరిహద్దులను ఖరారు చేయాలన్నారు. ఈ ప్రక్రియలో ఎక్కడా జాప్యం జరగకుండా నూటికి నూరు శాతం పరిష్కారం చూపాలనే లక్ష్యంతో ముందుకు సాగాలని అధికారులను ఆదేశించారు.

### ప్రజాప్రతినిధులకు ప్రత్యేక శిక్షణ, నిధుల వినియోగం

కొత్తగా ఎన్నికైన సర్పంచులు, కౌన్సిలర్లు, మేయర్లు, చైర్మన్లకు పాలనాపరమైన అంశాలపై పూర్తిస్థాయి అవగాహన కల్పించేందుకు ఈ నెల 12న ఉమ్మడి జిల్లా స్థాయిలో ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మంత్రి ప్రకటించారు. అనుభవజ్ఞులైన అధికారులతో ఈ శిక్షణ ఇప్పించడం ద్వారా, గ్రామాల్లో నిధుల వినియోగంపై వారికి స్పష్టత వస్తుందన్నారు. ముఖ్యంగా గత రెండేళ్ల నుంచి పెండింగ్‌లో ఉన్న పంచాయతీ నిధులు ఇప్పుడు విడుదలవుతున్నాయని, వాటిని గ్రామాభివృద్ధికి పారదర్శక పద్ధతిలో ఖర్చు చేసేలా విలేజ్ సెక్రటరీలతో కలిసి పని చేయాలని సూచించారు.

### సాగు పద్ధతుల్లో మార్పు, రైతుల్లో చైతన్యం

వ్యవసాయ రంగంలో రైతులు విచక్షణారహితంగా వాడుతున్న ఎరువులు, పురుగుమందుల ప్రభావం భూసారంపై పడుతోందని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. 99 రోజుల ప్రణాళికలో భాగంగా ప్రతి రైతుకూ భూసార పరీక్షలు, పంట మార్పిడి విధానంపై అవగాహన కల్పించాలన్నారు. అధికారులే నేరుగా రైతుల వద్దకు వెళ్లి ఆధునిక సాంకేతికతను వివరించాలని, అవసరమైతే ఇతర ప్రాంతాల్లోని ఆదర్శ సాగు పద్ధతులను పరిశీలించేందుకు ప్రభుత్వ ఖర్చుతో రైతులకు క్షేత్ర పర్యటనలు ఏర్పాటు చేయాలని వ్యవసాయ అధికారులకు సూచించారు.



### పార్టీలకు అతీతంగా ప్రజా సేవ

ఎన్నికల సమయంలో రాజకీయాలు ఉన్నా, గెలిచిన తర్వాత ప్రజాప్రతినిధులందరూ ప్రజల కోసమే పని చేయాలని మంత్రి ఉద్ఘాటించారు. ఈ అభివృద్ధి ప్రణాళికలో అధికార, ప్రతిపక్ష పార్టీలనే భేదం లేకుండా అందరినీ భాగస్వాములను చేయాలన్నారు. ముఖ్యంగా విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో అధికారులు మరింత శ్రద్ధ వహించి ప్రభుత్వ ఆలోచనలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లా కలెక్టర్లు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మరియు వివిధ శాఖల ఉన్నతాధికారులు, మున్సిపల్ కార్పొరేషన్ మేయర్లు, చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.

## నిత్యాన్నదానానికి కూరగాయలు వితరణ

**తిరివీధి లక్ష్మీ రామారావు సేవా ట్రస్ట్ వ్యవస్థాపక చైర్మన్ తిరివీధి కృష్ణ**



తిరివీధి కృష్ణ శుక్రవారం కూరగాయలను వితరణగా అందించారు. ఈ సందర్భంగా రామకృష్ణ సేవా సమితి చైర్మన్, రిటైర్డ్ విఆర్వో పంద్రంగి సత్యనారాయణమూర్తి, బ్రహ్మచారి భాస్కరన్ స్వామీజీ లు మాట్లాడుతూ తిరివీధి లక్ష్మీ రామారావు సేవా ట్రస్ట్ వ్యవస్థాపక చైర్మన్ తిరివీధి కృష్ణ దాతృత్వంతో కూరగాయలు, న్యూట్రిషన్ ఫుడ్ అందించడం అభినందనీయమన్నారు. సేవాసమితిలో నిత్యం వయోవృద్ధులు, వికలాంగులు 40 మందికి నిత్యం అన్నదానం నిర్వహించటం జరుగుతుందన్నారు. సాయంత్రం వేళ మరో 40 మంది చిన్నారి విద్యార్థులకు ఉచితంగా ట్యూషన్ చెప్పడంతో పాటు భోజనం అందించడం జరుగుతుందన్నారు. చిన్నారులకు శక్తిసామర్థ్యాలు పెంపొందించేందుకు న్యూట్రిషన్ ఫుడ్ పాకెట్స్ అందించటం జరుగుతుందన్నారు. తిరివీధి కృష్ణ అనేక పర్యాయాలు కూరగాయలు వితరణగా అందించినట్లు తెలిపారు. తిరివీధి కృష్ణ ఆధ్వర్యంలో అనేక సందర్భాలలో సొంత నిధులు, మరికొన్ని విధాలుగా స్నేహితులు, సన్నిహితులు, దాతల సహకారంతో కూరగాయలు, బియ్యం, న్యూట్రిషన్ ఫుడ్ వితరణగా అందించడం అభినందనీయమన్నారు. తిరివీధి కృష్ణ ఆధ్వర్యంలో అనేకమంది మిత్రులు, ఆత్మీయులు, పలు ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులచే కూరగాయలు వితరణగా అందించిన సందర్భాలు అనేకం ఉన్నాయన్నారు. సమాజంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలు రామకృష్ణ సేవా సమితి లో అన్నదాన వితరణ అందుకుంటున్న పేదలకు అవకాశం మేరకు వాస్తురూపమైన వితరణ అందించి దాతృత్వం చాటుకోవాలని కోరారు. తిరివీధి కృష్ణ మాట్లాడుతూ తనవంతుగా సామాజిక బాధ్యతను గుర్తించి తల్లిదండ్రుల సమానులైన నిరుపేద కుటుంబాల నుండి వచ్చిన పెద్దలకు నిత్య అన్నదానం, సాయంత్రం వేళ పేద కుటుంబాలలోని చిన్నారులకు ఉచితంగా ట్యూషన్ చెబుతూ, న్యూట్రిషన్ ఫుడ్, భోజనం పెట్టడం రామకృష్ణ సేవా సమితి నిర్వాహకుల సేవ అనిర్వచనీయమన్నారు. తన అవకాశం మేరకు కూరగాయలు, న్యూట్రిషన్ ఫుడ్ అందిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటివరకు తనతో ప్రయాణం చేస్తున్న ఎందరో మిత్రులు, శ్రేయోభిలాషులు కూరగాయలను వితరణగా అందిస్తూ దాతృత్వాన్ని చాటుతున్నట్లు వివరించారు. సమాజంలో అన్ని వర్గాలకు చెందిన ప్రజలు స్పందించి రామకృష్ణ సేవా సమితి నిర్వహిస్తున్న ఈ బృహత్తర సేవా కార్యక్రమంలో భాగస్వాములు కావాలని తిరివీధి కృష్ణ పిలుపునిచ్చారు. జన్మనిచ్చిన తల్లిదండ్రులను ప్రేమించాలన్నారు. తల్లిదండ్రుల సమానులైన పెద్దలను గౌరవించి, సేవా భావం కలిగి ఉండాలన్నారు. సమాజంలో నిరాదరణకు గురి అవుతున్న వారి పట్ల దాతృత్వాన్ని కనపరిచి, అవకాశం మేరకు చేయూతన అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తిరివీధి లక్ష్మీ రామారావు సేవా ట్రస్ట్ వ్యవస్థాపక చైర్మన్ తిరివీధి కృష్ణ, సభ్యులు, సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి వక్తృత్వ పోటీలలో ప్రతిభ కనబరిచిన నూజివీడు విద్యార్థిని



నూజివీడు జడ్పీ గర్ల్స్ హై స్కూల్ విద్యార్థిని అర్చన వక్తృత్వ పోటీలలో జిల్లా ప్రథమ బహుమతి పొందినందుకు హెచ్ఎం అనురాధ, ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు అభినందించారు. కొవ్వలిలో శుక్రవారం నిర్వహించిన విజ్ఞాన వారోత్సవాల జిల్లా స్థాయి పోటీలలో అర్చన ప్రథమ స్థానం కైవసం చేసుకుంది. డీఈవో ఎం వెంకట లక్ష్మమ్మ చేతులమీదుగా అర్చన కు జ్ఞాపిక, ప్రశంస పత్రం అందించారు. హెచ్ఎం అనురాధ మాట్లాడుతూ తమ పాఠశాలలోని బాలికలు చదువుతోపాటు అన్ని రంగాలలోనూ ప్రతిభ కనపరిచి అగ్రస్థానాన్ని నిలుస్తున్నట్లు చెప్పారు. చదువు, క్రీడలు, సాంస్కృతిక అంశాలు, సాంప్రదాయాలు, అనేక రకాల పోటీలలో అగ్ర భాగాన నిలిచి నూజివీడు ఖ్యాతిని దశ దిశలా వ్యాప్తింప చేస్తున్నట్లు చెప్పారు. అర్చన జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు పొందాలని ఆశీర్వదించారు.

## నేడు విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో మహిళాదినోత్సవ వేడుకలు

**-రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు కే. ఆర్. సూర్యనారాయణ**




విజయవాడ, మార్చి 6 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మార్చి 7 వ తేదీ శనివారం విజయవాడ లోని తుమ్మల పల్లి కళాక్షేత్రంలో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘ అధ్యక్షులు కాశీభట్ల రామ సూర్యనారాయణ తెలిపారు.తమ సంఘంలో ఈ సంవత్సరం మహిళా విభాగాన్ని ఏర్పాటు చేసి రాష్ట్రస్థాయి జిల్లాస్థాయి కార్యవర్గాన్ని ఎన్నుకున్నామని తెలిపారు. నూతన కమిటీ ఆధ్వర్యంలో జరిగే మహిళా దినోత్సవం అంటే కేవలం ముగ్గులు, కుర్చీల ఆటలకే పరిమితం కాకుండా ఉద్యమ స్ఫూర్తిని వాస్తవ దృక్పథాన్ని చాటే విధంగా భావితరాలకు ఆదర్శప్రాయంగా అనుసరించే విధంగా ఉండాలో చేసి చూపుతామని అన్నారు. మహిళలంతా అధిక సంఖ్యలో హాజరై పని చేసే పరిస్థితులలో ఉండే చట్ట రక్షణలు, ఆర్థిక సాధికారత,ఆరోగ్యం పట్ల సానుకూల దృక్పథం తదితర అంశాల పై నిష్ణాతులైన మేధావుల ప్రసంగాలను విని అవగాహన చేసుకోవాలని కోరారు. మహిళా విభాగ రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ పి లీలావతి మాట్లాడుతూ ఇది మహిళలకు లభించిన చక్కటి అవకాశం గా భావించాలని,తమ హక్కుల గురించి తెలుసుకుని చక్కటి అవగాహనతో మెరుగైన జీవితాన్ని మెరుగైన సామాజిక ఆర్థిక జీవితాన్ని సాధ్యం చేసుకోవాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 1500 మంది ఈ సభకు హాజరుకానున్నారని అన్ని ఏర్పాట్లు చేశామని రాష్ట్ర కార్యదర్శి రమేష్ కుమార్ తెలిపారు. మహిళలంతా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర మహిళా కార్యదర్శి పి హేమలత విజ్ఞప్తి చేశారు.

## కనకదుర్గమ్మ సన్నిధిలో కుంభాభిషేక మహోత్సవాలు ప్రారంభం.



విజయవాడ, మార్చి 6 ( అజయ్ నారగాని విజయవాడలోని దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానంలో 12 ఏళ్లకోసారి నిర్వహించే కుంభాభిషేక మహోత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. నేటి నుంచి మూడు రోజులపాటు ఈ ఉత్సవాలను నిర్వహించనున్నారు. తొలి రోజు శ్రీ కనక దుర్గానగర్ ప్రవేశ ద్వారం నుంచి వేదపండితులు, అర్చకులు పవిత్ర కలశాలను తీసుకుని ఇంద్రకీలాద్రికి చేరే 'కలశ ఉరేగింపు' కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. అనంతరం యాగశాల, గణపతి పూజ, పుణ్యాహవచనం కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఈవో మాట్లాడుతూ మహాకుంభాభిషేకం సందర్భంగా భక్తులకు ఇబ్బందులు కలగకుండా కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి పర్యవేక్షణలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని వారు కోరారు. దేవస్థానం ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈవో శీనా నాయక్, అధికారులు పాల్గొన్నారు. ఇంద్రకీలాద్రికి కంచి పీఠాధిపతి జగద్గురు కంచి కామకోటి పీఠాధిపతులు శ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ స్వామి శుక్రవారం సాయంత్రం ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఇంద్రకీలాద్రిపై ప్రతి 12 ఏళ్లకోసారి నిర్వహించే అత్యంత పవిత్రమైన "మహా కుంభాభిషేకం" వేడుకల్లో పాల్గొననున్నారు.

## ఉద్యాన వన పంటలపై రైతులకు శిక్షణ




గోకవరం-నేటిసుబోదయ.: మండలం లోని మల్లవరం గ్రామంలో ఉద్యాన శాఖ, కెవికె పందిరిమామిడి వారు సంయుక్తంగా నిర్వహించిన ఉద్యాన పంటలు పై రైతుల శిక్ష కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా ఉద్యాన పంటలో ప్రాముఖ్యత పంట యాజమాన్య పద్ధతులు శాస్త్రవేత్త డాక్టర్ ప్రవీణ్ వివరించారు. జీడిమామిడిలో పిక్క ముక్కలు కంటే అంటూ మొక్కలు మేలైన వంగడాలని , కెవికె పందిరిమామిడి ద్వారా బిపిపి-8-బిపిపి-9 అధికదిగుబడిలిచ్చే రకాలను వారు రైతులకు మొక్క 50 రూపాలు చొప్పున సరఫరా చేస్తామని తెలిపారు. కావలసినవారు వారిని సంప్రదించాలని శాస్త్రవేత్త డాక్టర్ పుష్ప తెలిపారు. ఉద్యాన అధికారి రిని మాట్లాడుతూ నీరు సదుపాయం ఉన్నా రైతులు పంట మార్పిడి విధానాన్ని అవలంబించి పామాయిల్ వేసుకోవాలని ప్రభుత్వం అందిస్తున్న వివిధ రాయితీ వివరాలు ఆమె తెలిపారు. కె.వికే పందిరి మామిడి వారు అనంతరం ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా ఎస్సి రైతులకు కొలుపు గుప్పు చేసే యంత్రాలను రైతులకు ఉచితంగా 100% రాయితీతో అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్లవరం గ్రామ సర్పంచ్ లక్ష్మీ,అర్జునరావు గ్రామ ఉద్యాన సహాయకులు రోహిత్, షణ్ముఖ పాల్గొన్నారు.

## సీఎం నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన పాపులేషన్ మేనేజ్మెంట్ పాలసీ పై హర్షం

**-- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు**

**-ప్రజల జీవితాల్లో మార్పు రావాలంటే సాహసోపేతమైన పాలసీలు అవసరం : యార్లగడ్డ**



విజయవాడ, మార్చి 6 ( అజయ్ నారగాని – నేటి శుభోదయ) ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన పాపులేషన్ మేనేజ్మెంట్ పాలసీ పై ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు హర్షం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన సభలో మాట్లాడుతూ రాష్ట్రంలో బడ్జెట్ పరంగా కొన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ, ప్రజల జీవితాల్లో మార్పు రావాలంటే ఇలాంటి సాహసోపేతమైన పాలసీలు అవసరమని, ముఖ్యమంత్రి నిర్ణయాన్ని అందరూ మద్దతించాలని కోరారు. తలసరి ఆదాయంలో ప్రపంచంలోనే 15వ స్థానంలో ఉన్న స్వీడన్ వంటి ధనిక దేశం కూడా జనాభా పెరుగుదల కోసం ప్రోత్సాహకాలు ఇస్తోందని, అదే క్రమంలో మన రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా 25,000 ఆర్థిక సాయం అందించడం గొప్ప విషయమని కొనియాడారు. అమెరికా వంటి అగ్రరాజ్యంలో కూడా ఐవీఎఫ్ వంటి చికిత్సలకు ఉచిత సౌకర్యం లేదని, ఇన్సూరెన్స్ ఉంటేనే వైద్యం అందే పరిస్థితి ఉందని గుర్తు చేశారు. కానీ ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ ఆసుపత్రుల్లో కూడా ఈ సదుపాయాన్ని తీసుకురావాలనే ఆలోచన అమెరికాకు కూడా రాలేదని ఆయన ప్రశంసించారు.విదేశాల్లో ఉన్న సుమారు 10 లక్షల మంది ఎన్ఆర్ఐలు తిరిగి ఆంధ్రప్రదేశ్‌కు వచ్చేలా, ఇక్కడ పెట్టుబడులు పెట్టి పరిశ్రమలు స్థాపించేలా ప్రభుత్వం ప్రోత్సాహకరమైన పాలసీలు తీసుకువస్తే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంత ఆశాజనకంగా లేకపోయినా, భవిష్యత్ తరాల కోసం ఈ నిర్ణయం తీసుకున్నందుకు ముఖ్యమంత్రికి మరోసారి కృతజ్ఞతలు తెలియజేశారు.ఎమ్మెల్యే యార్లగడ్డ ప్రసంగంపై ముఖ్యమంత్రి స్పందిస్తూ, రాష్ట్రం ప్రస్తుతం ఆర్థికంగా 'వెంటిలేటర్' మీద ఉన్న స్థితి నుండి బయటకు వస్తోందని, కేవలం దూరదృష్టితోనే ఈ నిర్ణయాలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇజ్రాయిల్ వంటి దేశాలు యుద్ధం వంటి ఉద్రిక్త పరిస్థితుల్లో కూడా తమ జనాభా రేటును (టి. ఎఫ్. ఆర్ ) 3 గా మెయింటైన్ చేస్తున్నాయని ఆయన ఉదాహరణగా పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారంతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దుతూనే, అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

## సోదరుని పరీక్ష... సోదరికి "శిక్ష"ణ



తన సోదరుడు అనారోగ్యంతో ఉండడంతో ఓ సోదరి నిత్యం ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్ష కేంద్రానికి తీసుకురావడం జరుగుతుంది. పరీక్షా కేంద్రాల్లో సోదరుడు పరీక్ష వ్రాస్తుండగా... సోదరి సాఫ్ట్వేర్ కంపెనీ "శిక్ష"ణ పొందుతూ ఓ అరుగుపై ఆరుబయట ల్యాప్ టాప్ తో ఉండడం జరిగింది. ఈ సంఘటన నూజివీడు పట్టణంలో శుక్రవారం చోటు చేసుకుంది. నూజివీడు కు చెందిన చందు అనారోగ్యంతో చికిత్స పొందుతున్నాడు. ఇంతలో ఇంటర్ పబ్లిక్ పరీక్షలు రానే వచ్చాయి. అనారోగ్యంతో నీరసంగా ఉన్న సోదరుడు చందు ను, అతని సోదరి స్వాతి రోజు మాదిరిగానే శుక్రవారం ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్ష కేంద్రానికి తీసుకువచ్చింది. కళాశాలలో సోదరుడు చందు పబ్లిక్ పరీక్ష రాస్తున్నాడు. అదే సమయానికి చందు సోదరి స్వాతి కి సాఫ్ట్వేర్ కంపెనీ "శిక్ష"ణ ఉండడంతో పరీక్షా కేంద్రానికి సమీపంలో ఆరుబయట పరుగు పైనే ల్యాప్ టాప్ లో ఆన్లైన్ శిక్షణ అందుకున్నది. తోబుట్టువుల అనుబంధం... ఒకరికొకరు సహకరించుకున్న తీరు... నేటి సమాజానికి ఆదర్శంగా నిలిచింది. ఇది రక్తసంబంధం... ఇదే విడదీయరాని అనుబంధం అంటూ... సమాజానికి గొప్ప సందేశం అందిస్తున్నది ఈ దృశ్యం.


## శ్రీ రఘునాధుని కళ్యాణ మహోత్సవానికి సర్వం సిద్ధం



నూజివీడు మండలం గొల్లపల్లి గ్రామంలో స్వయంభుగా వేంచేసియున్న శ్రీ రఘునాథ స్వామి వారి కళ్యాణానికి సర్వం సిద్ధం చేసినట్లు కార్యనిర్వహణాధికారి నల్లూరి సతీష్ కుమార్, దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ వరుగు నీలిమ తెలిపారు. గొల్లపల్లి గ్రామంలోని ఎండోమెంట్ కార్యాలయంలో శుక్రవారం శ్రీ రఘునాథ స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని శ్రీ రఘునాథ స్వామి వారి కళ్యాణం అంగారంగ వైభవంగా నిర్వహించేందుకు తగిన సన్నాహాలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. శ్రీరామనవమికి భద్రాద్రిలో సీతారాముల కళ్యాణం అనంతరం మూడవ నాడు ద్వాదశి నాడు గొల్లపల్లిలోని శ్రీ రఘునాథ స్వామి వారి కళ్యాణం నిర్వహించటం ఆనవాయితీగా వస్తున్న సాంప్రదాయం అన్నారు. ఈ ఏడాది స్వామివారి కళ్యాణం వీక్షించేందుకు సుమారు 25వేల మంది భక్తులు రానున్నట్లు అంచనా వేశామన్నారు. అందుకు తగినట్లుగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన ఏర్పాట్లు చేసామన్నారు. భక్తులందరికీ స్వామి వారి దర్శనం, స్వామి వారి అన్న ప్రసాదం అందుతుందన్నారు. ఈనెల 27వ తేదీ నుండి ఏప్రిల్ 4వ తేదీ వరకు శ్రీ రఘునాథ స్వామి వారి కళ్యాణ మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని వివరించారు.

## విద్యతో పాటు విహారయాత్రల ద్వారా విజ్ఞానం అలవర్చుకోవాలి

**--తెలుగుదేశం పార్టీ మాజీ మండలాధ్యక్షుడు చల్లగుళ్ల శోభనాద్రి చౌదరి**





కైకలూరు , మార్చి 6 ( అజయ్ నారగాని – నేటి శుభోదయ): కైకలూరు నియోజకవర్గ ఏం.ఎల్.ఏ.కామినేని శ్రీనివాస్ ఆదేశానుసారం తెలుగుదేశం పార్టీ మాజీ మండలాధ్యక్షుడు చల్లగుళ్ల శోభనాద్రి చౌదరి అధ్యక్షతన అయన తనయుడు ఆదిత్య చౌదరి ఆధ్వర్యములో పెదపాలపర్రు లోని ఈదర శోభనాద్రి మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ,విద్యారులను అమరావతి లోని సచివాలయ సందర్శనకి వెళ్లివచ్చిన విద్యార్థిని, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆనంతరం చల్లగుళ్ల శోభనాద్రి చౌదరి మాట్లాడుతూ మాపూర్వికులు కట్టించిన ఈ పాఠశాలలో ఎంతోమంది విద్యార్థిని,విద్యార్థులు దేశ,విదేశాలలో ఉన్నత పదవులు,ఉద్యోగ,వ్యాపారలలొ స్థిరపడి పాఠశాలకు మంచి పేరు,గుర్తింపును తీసుకువస్తున్నందుకు ఆనందముగా ఉందని,నేటి బాలలే రేపటి పౌరులని, విద్యార్థిని,విద్యార్థులు విద్యతొ పాటు విజ్ఞానాన్నికూడా పెంపొందించు కోవాలని,విహార యాత్రల సందర్శన ద్వారా జ్ఞానాన్ని పెంపోదించుకొని చరిత్రలోని ప్రముఖులు నిర్మించిన స్థలాలు,చిత్రాలను సందర్శించినప్పుడు మధురానుభూతని పొంది,కళా సంపదని, మీరు కూడా భావితరాలకు తెలియచేయటానికి దోహద పడుతుందని చెప్పి అమరావతి లోని సచివాలయ సందర్శన గురించి విద్యార్థిని,విద్యార్డులని అడుగగా సచివాలయం లోని స్పీకర్ అయ్యన్న పాత్రుడు,హోమ్ శాఖ మంత్రి అనితలని కలిసామని,అసెంబ్లీ సమావేశపు గదిని చూసామని, అసెంబ్లీ ప్రాంగణం అంతా చూసామని,ఉండవల్లి లోని అనాటి రాజులు నిర్మించిన కొండలలోని గృహలు చూసామని,అనంత పద్మనాభస్వామీ పెద్ద దేవతా విగ్రహాన్ని చూసి మధురానుభూతిని పొందామని,స్పీకర్ అయ్యన్న పాత్రుడు మావివరాలు తెలుసుకొని తన సొంత ఖర్చులతో పోలవరం ప్రాజెక్ట్ కూడా చూడటానికి పంపిస్తామన్నారని, ఈ సందర్శన అవకాశం కల్పించినందుకు చల్లగుళ్ల శోభనాద్రి చౌదరికి, శోభనాద్రి తనయుడు ఆదిత్య చౌదరికి, ఏం.ఎల్.ఏ. కామినేని శ్రీనివాస్ కి,స్కూల్ అధ్యాపక సిబ్బందికి,స్కూల్ అభివృద్ధి కమిటీ సభ్యుడు గన్నమనేని వెంకటేశ్వరరావు కి ప్రత్యేక ధన్యవాదములు తెలియచేస్తున్నామన్నారు.

## మండలిలో ప్రతిపక్ష నేత బొత్సకు అస్వస్థత



విజయవాడ, మార్చి 6 ( అజయ్ నారగాని – నేటి శుభోదయ) శాసనమండలిలో ప్రతిపక్షనేత బొత్స సత్యనారాయణ అస్వస్థతకు గురయ్యారు. సభలో ప్రసంగిస్తూ అస్వస్థతకు గురవ్వడంతో అక్కడి అధికారులు అత్యవసరంగా అసెంబ్లీకి వైద్యులను పిలిపించారు. పరీక్షించిన వైద్యులు బీపీలో హెచ్చుతగ్గుల వల్లే అస్వస్థతకు గురైనట్లు వెల్లడించారు. ఆయనకు విశ్రాంతి అవసరమని స్పష్టం చేశారు. వైద్యుల సూచన మేరకు బొత్స ఇంటికి బయల్దేరారు. సభలో ప్రసంగించేటప్పుడు పరిస్థితిని గమనించిన ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆయన్ను విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కి తరలించే అవకాశం ఉంది.

## వ్యవసాయ కార్మిక సంఘం యన్టీఆర్ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి.



ఎన్టీఆర్ జిల్లా ,జగ్గయ్యపేట, మార్చి 6(బేతురంగా, నేటి శుభోదయం)జగ్గయ్యపేట: వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలు ఈనెల 17, 18 తేదీలలో చీమలపాడులో జరుగుతున్నాయని ఆ మహాసభలను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోటా కళ్యాణ్ కోరారు. మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో శుక్రవారం గ్రామ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోట కళ్యాణ్ మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులు వ్యవసాయ రంగంలో సంపద సృష్టించడంలో కీలకపాత్ర పోషిస్తున్నారు. రైతులు, వ్యవసాయ కార్మికుల శ్రమవల్లే సామాన్యుని నుండి దేశప్రధాని వరకూ ఐదువేళ్ళు నోట్లోకి వెళ్తున్నాయి. వారి సమస్యలపై నిరంతరం పనిచేసే సంఘం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం. ఈ సంఘం జిల్లా 33వ మహాసభలు 2026 మార్చి 17, 18 తేదీల్లో చీమలపాడులో జరగనున్నాయి. ఈ మహాసభలకు జిల్లా వ్యాప్తంగా 200 మంది ప్రతినిధులు హాజరవుతున్నారు. ఏ.కొండూరు మండలం కిడ్నీ సమస్య, రైతాంగ పోరాటాలు, భూమి, కూలి, ఉపాధి హామీ పోరాటాలకు నిలయం. నేటికి ఈ పోరాటాలు కొనసాగుతున్న నేపథ్యంలో ఈ మహాసభలు జరిపి తలపెట్టారు. భూ సమస్య పై వివిధ రూపాల్లో అనేక సమరశీల పోరాటాలు నిర్వహించడంతోపాటు ప్రభుత్వానికి చెందిన మిగులు భూములు, ఇండ్లస్థలాల సమస్యలపై, అసైన్డ్, సీలింగ్, భూములపై వ్యవసాయ కార్మిక సంఘం నిరంతరం పోరాడుతున్నది. ఎన్డీయె కూటమిలోని కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేరు మార్పు చేసింది విడి జి రామ్ జీ పేరు తో కొత్త చట్టం ను తీసుకుని రావడం జరిగింది పాత చట్టం అమలు చేయాలని ఆందోళన లు చేస్తుంది. కులవివక్ష వ్యతిరేకంగా, సామాజిక న్యాయం కోసం ఆందోళన, పోరాటాలు నిర్వహిస్తున్నదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కోట కృష్ణ, వ్యవసాయ మెట్లు మస్తాన్ వలీ, సుగుణ, పద్మ, ఇమాంబీ, భాస్కరరావు, తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## - ఇంటర్ పరీక్షలలో ఎక్కడా మాస్ కాపీయింగ్ జరగకుండా సిసి కెమెరాలతో నిఘా పెట్టాలి

**- ఎక్కడైనా మాస్ కాపీయింగ్ జరిగితే సంబంధిత ఇన్విజిలేటర్, కేంద్రం పర్యవేక్షకులపై చర్యలు**

**- ఏలూరులోని పిడిబిటి కళాశాలలో ఇంటర్ పరీక్షల నిర్వహణను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి**



ఏలూరు, నేటి శుభోదయ ::: ఇంటర్ పరీక్షలలో మాస్ కాపీయింగ్ జరగకుండా సిసి కెమెరాల ద్వారా పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక అశోక్ నగర్ లోని పిడిబిటి కళాశాలలో శుక్రవారం ఇంటర్ పరీక్షల నిర్వహణను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతీ రూమ్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ఏలూరు జిల్లాలో ఇంటర్ పరీక్షలను 130 కేంద్రాలలో ఈనెల 24వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. 34,615 మంది విద్యార్థినీ, విద్యార్థులు హాజరుకానున్నట్లు చెప్పారు. ప్రతీ పరీక్షా కేంద్రాల హాల్స్ లో సిసి కెమెరాలతో నిఘా ఏర్పాటుచేయడం జరిగిందని, ఎక్కడైనా మాస్ కాపీయింగ్ జరిగితే సంబంధిత ఇన్విజిలేటర్ పై చర్యలు తీసుకుంటామని, ఎక్కడా మాస్ కాపీయింగ్ జరగకుండా ఇన్విజిలేటర్లు పర్యవేక్షించాలన్నారు. పరీక్షా కేంద్రాలలో సెల్ ఫోన్ లను ఎట్టిపరిస్థితులలోనూ అనుమతించవద్దన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద జిరాక్స్, ఇంటర్ నెట్ సెంటర్ల ను ఉదయం 8.30 గంటల నుంచి పరీక్ష ముగిసేవరకు ఆయా షాపులను మూసివుంచాలన్నారు. పరీక్షా కేంద్రాలలో త్రాగునీరు, పారిశుద్యం ఏర్పాట్లను ప్రతిరోజు పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. పరీక్షల నిర్వహణకు సంబంధించి జిల్లా కేంద్రంలో కంట్రోల్ రూమ్ 08812-230197 ఫోన్ నెంబరుతో ఏర్పాటు చేయడం జరిగిందని, ఏదైనా సమస్య ఉంటె కంట్రోల్ ఫోన్ చేయవచ్చని కలెక్టర్ చెప్పారు. అనంతరం కళాశాలలోని సిసి కెమెరాల పర్యవేక్షణ విభాగాన్ని కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ వెంట ఆర్ఐఓ పి. యోహాను, ఏలూరు తహసీల్దార్ గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

## - ఎమ్మెల్యే ల ప్రజాదర్బార్ లో అందిన వినతుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

**-- 10 సూత్రాలు, పీ4 కార్యక్రమాలు పూర్తి లక్ష్య సాధన చేయాలి**

**-- జిల్లాలోని నియోజకవర్గాలను ర్యాంకింగ్ లలో ముందుస్థాయిలో ఉండేలా చూడాలి**

**-- నియోజకవర్గ స్థాయిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలి**



ఏలూరు, నేటి శుభోదయ :::: నియోజకవర్గ స్థాయిలో ఎమ్మెల్యే లు నిర్వహించే 'ప్రజాదర్బార్' లో అందిన వినతులు నిర్దేశించిన సమయంలోగా పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుండి శుక్రవారం ప్రజాదర్బార్ లో వినతులు పరిష్కారం, 10 సూత్రాల అమలు, పీ4 కార్యక్రమం, వాట్సాప్ గవర్నెన్స్ , అంతర్జాతీయ మహిళా దినోత్సం నిర్వహణ, వివిధ ప్రభుత్వ పధకాల అమలుపై వివిధ శాఖల జిల్లా అధికారులు, నియోజకవర్గ విజన్ యూనిట్ కార్యాలయాల అధికారులతో కలెక్టర్ జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయిలో ఎమ్మెల్యే లు ప్రజాదర్బార్ లు నిర్వహించి ప్రజల నుండి పెన్షన్లు, భూ సమస్యలు, సామజిక సమస్యలపై వినతులను స్వీకరిస్తున్నారని, వాటి పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి, నిర్దేశించిన సమయంలోగా పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమస్య పరిష్కారం అయ్యేంతవరకు ప్రతీ దశలోనూ సంబంధిత సిబ్బందితో నియోజకవర్గ విజన్ యూనిట్ కార్యాలయ సిబ్బంది పరిశీలించాలన్నారు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్న 10 సూత్రాల కార్యక్రమాలను నూరు శాతం లక్ష్యాలను సాధించేలా అధికారులు పనిచేయాలన్నారు. జిల్లాలోని ప్రతీ నియోజకవర్గ స్థాయిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించేలా నియోజకవర్గ స్థాయి ప్రత్యేక అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మహిళా దినోత్స కార్యక్రమంలో నిర్వహించే కార్యక్రమాలపై సంబంధిత ఎమ్మెల్యేతో చర్చించి కార్యక్రమాల ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు . నియోజకవర్గాల అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం ర్యాంకింగ్ ఇస్తున్న దృష్ట్యా, సిబ్బంది 10 సూత్రాల కార్యక్రమాలు పూర్తిస్థాయిలో అమలు జరిగి, జిల్లాలోని ప్రతీ నియోజకవర్గం అభివృద్ధిలో ర్యాంకింగ్ లో ముందువరసలో ఉండేలా నియోజకవర్గ విజన్ యూనిట్ కార్యాలయ పర్యవేక్షించాలన్నారు. పీ4 కార్యక్రమంలో నూరు శాతం బంగారు కుటుంబాలను మార్గదర్శులతో అనుసంధానం చేయాలన్నారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రభుత్వ అందిస్తున్న సేవలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కలిగించి, ప్రజలు వినియోగించుకునేలా గ్రామ స్థాయి సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, నియోజకవర్గ విజన్ యూనిట్ కార్యాలయాల ఇంచార్జ్ లు పాల్గొన్నారు.

## జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ న్యాయవాదులు కోర్ట్ విధులు బహిష్కరించి నిరసన



ఎన్టీఆర్ జిల్లా, జగ్గయ్యపేట, మార్చ్ 6(బేతురంగా నేటి శుభోదయ) :నందిగామ బార్ అసోసియేషన్ న్యాయవాది శ్రీ కొండ్రు సందీప్ పై అదేవిధంగా గుంటూరు బార్ అసోసియేషన్ న్యాయవాది కామిశెట్టి చెన్నకేశవులు పై పాశవిక దాడిని తీవ్రంగా ఖండిస్తూ... జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీ అన్నెపాగ సుందరరావు ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన కార్యక్రమం చేపట్టారు...ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ న్యాయవాదుల రక్షణ చట్టం తక్షణ అమలును విజ్ఞప్తి చేశారు... ఈ కార్యక్రమంలో అన్నెపాగ సుందరరావు, దాసరి నాగేశ్వరావు, పసుపులేటి సత్య శ్రీనివాసరావు,గోనెల వెంకటేశ్వర్లు, . గోపినాథ్, రత్నబాబు, . మురళి, బడే జోగింద్ర కుమార్,బూడిద నరసింహ రావు నరసింహరావు, వీ.ఆంజనేయులు, రావూరి ప్రసాద్,గ్రా.నాగరాజు,గోనుగుంట్ల శ్రీనివాస్ గౌడ్, ప్రతాప రెడ్డి, గురువులు రాజు, ఐ. వెంకటకృష్ణ,చిన్న గాంధీ, .కృష్ణం రాజు అంకమ రాజు, శేష కుమారి, తదితరులు పాల్గొన్నారు...

## ఫోరం.ఫర్.అర్.టీ.ఐ.ఆధ్వర్యంలో అమరావతి కి జీవం పోద్దాం కార్యక్రమం



గుడివాడ, మార్చి 6 (అజయ్ నారగాని – నేటి శుభోదయ ) "అమరావతి కి జీవం పోద్దాం"రాష్ట్ర రాజధాని నిర్మాణం లో భాగస్వాములమవుదాం"అనే నినాదంతో అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి పిలుపుతో ఎకీభవిస్తూ ఫోరమ్ ఫర్ అర్.టీ.ఐ. ఆధ్వర్యంలో అంబుల వైష్ణవికి, ఆమె తండ్రి డాక్టర్ మనోజ్ లు ముఖ్య అతిధులుగా విచేస్తున్నారని ఫోరం ఫర్ ఆర్. టి. ఐ.జాతీయ కార్యదర్శి బి. బి. వి.నరసింహారావు తెలిపారు. శుక్రవారం కైకలూరు నియోజకవర్గం పెదపాలపర్రులో జాతీయ గౌరవ అధ్యక్షులు ప్రత్తిపాటి చేసంద్రమోహన్, జాతీయ అధ్యక్షుడు మట్టా ప్రసాద్, ఉపాధ్యక్షుడు నడా విక్టర్ పాల్ తో కలసి మాట్లాడుతూ త్వరలో జాతీయ,రాష్ట్ర వివిధ హోదాలలో ప్రజాసేవ చేస్తున్న ఫోరం ఫర్ అర్.టీ.ఐ.కుటుంబ సభ్యులందరూ పాల్గొని తమవంతుగా అమరావతి అభివృద్ధికి, నవ్యాంధ్ర నిర్మాణానికి మన వంతుగా ప్రతి ఒక్కరం 116 రూపాయలు విరాళాలు ఇవ్వటానికి సంసిద్ధులవ్వాలని, అమరావతి రాజధాని నిర్మాణానికి విరాళాలు ప్రభత్వం ద్వారా సీ.అర్.డీ.ఏ. కి స్కాన్ చేసిన అందరికి డాక్టర్ మనోజ్ పాద పూజ చేసి దుస్సాలువాలతో ప్రతి ఒక్కరికి సన్మానం చేస్తారని తెలిపారు. కార్యక్రమం నిర్వహించేందుకు ప్రయత్నిస్తున్నామని, సమయం, తేదీ ,కార్యక్రమం నిర్వహించే ప్రదేశం త్వరలో తెలియచేస్తామని జాతీయ కార్యదర్శి బి.బి.వి.నరసింహారావు తెలియచేశారు.

## కూనవరంలో మంచినీటి పైప్‌లైన్‌కు మరమ్మతులు: నేటి సాయంత్రం కల్లా నీటి సరఫరా పునరుద్ధరణ



కూనవరం, మార్చి 6: ( శుభోదయం ) మండల కేంద్రమైన కూనవరం నుండి టేకులబోరు గ్రామానికి వెళ్లే ప్రధాన మంచినీటి పైప్‌లైన్ అకస్మాత్తుగా పగిలిపోవడంతో నీటి సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ సమస్యను గుర్తించిన వెంటనే గ్రామ సర్పంచ్ హేమంత్ కుమార్ స్పందించి, యుద్ధప్రాతిపదికన మరమ్మతు పనులను ప్రారంభించారు.గత కొంతకాలంగా ఈ పైప్‌లైన్ మార్గంలో లీకేజీలు ఉన్నట్లు గ్రామస్థులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అయితే, నేడు పైప్‌లైన్ పూర్తిగా పగిలిపోవడంతో టేకులబోరు పరిసర ప్రాంతాలకు వెళ్లే నీరు వృథాగా పోతోంది. ఈ విషయాన్ని గమనించిన సర్పంచ్ హేమంత్ కుమార్, సంబంధిత సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకుని పనులను స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. సర్పంచ్ హేమంత్ కుమార్ ప్రకటన ఈ సందర్భంగా సర్పంచ్ హేమంత్ కుమార్ మాట్లాడుతూ.పైప్‌లైన్ పగిలిన విషయం మా దృష్టికి రాగానే వెంటనే మరమ్మతులు మొదలుపెట్టాం. కార్మికులు నిరంతరాయంగా పని చేస్తున్నారు. శుక్రవారం సాయంత్రం కల్లా పనులన్నీ పూర్తి చేసి, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా త్రాగునీటి సరఫరాను పునరుద్ధరిస్తాం.ప్రజలకు విజ్ఞప్తి మరమ్మతు పనుల కారణంగా నీటి సరఫరాలో స్వల్ప ఆలస్యం జరుగుతుందని, గ్రామస్థులు సహకరించాలని పంచాయతీ యంత్రాంగం కోరింది. ఎండలు పెరుగుతున్న దృష్ట్యా, నీటి వృథాను అరికట్టాలని మరియు పైప్‌లైన్ పనుల అనంతరం నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు

## పెనుగంచిప్రోలు మండలంలో పర్యటిస్తున్న అధికారి



ఎన్టీఆర్ జిల్లా,పెనుగంచిప్రోలు, మార్చి 6(బేతురంగా, నేటి శుభోదయ) :నీతి ఆయోగ ఆధ్వర్యంలో అమలు అవుతున్న ఆస్పిరషనల్ బ్లాక్స్ ప్రోగ్రాం, సంపూర్ణత అభియాన్ 2.0 కార్యక్రమంలో భాగంగా ఈరోజు రాధిక మూలయా పెనుగంచిప్రోలు మండలాని సందర్శించారు, ఈ సందర్భంగా ముళ్లపాడు ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని, చెత్త సేకరణ కేంద్రాన్ని, పలు ప్రభుత్వ పాఠశాలలను, అంగన్వాడి కేంద్రాలను, ప్రభుత్వ వైద్యశాల, అలాగే ఆయా శాఖల ద్వారా అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు అందుతున్న సేవలు మరియు పథకాల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు,అదేవిదంగా ఆస్పిరషనల్ బ్లాక్స్ ప్రోగ్రాం క్రింద చేపడుతున్న కార్యక్రమాల అమలు స్థితి లక్ష్యల సాధన ప్రజలకు కలుగుతున్న ప్రయోజనాల పై సంబంధిత అధికారులతో చర్చించారు, ఈ పర్యటనలో ఎంపీడీవో, ఎమ్మార్వో, సర్పంచులు, మండల స్థాయి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## జాతీయ స్కాలర్షిప్ టెక్స్ట్ కు ఒప్పిచర్ల విద్యార్థి ఎంపిక




నేటి శుభోదయ 06కారంపూడి పలనాడు జిల్లా కారంపూడి :నేషనల్ మీన్ కం మెరిట్ స్కాలర్షిప్ టెక్స్ట్ కి కారంపూడి మండలం ఒప్పిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన 8 వ తరగతి చదువుచున్న మొగిలి మణికంఠ ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు విలీయం శౌరి బాబు తెలిపారు మణికంఠ కు 9 వ తరగతి నుండి సంవత్సరానికి పన్నెండు వేల రూపాయలు ఉపకారవేతనం వస్తుంది అని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు చిన్న రతయ్య తెలియజేశారు. శుక్రవారం పాఠశాల లో విద్యార్థి కి జరిగిన అభినందన సభలో ఉపాధ్యాయులు వాల్యా నాయక్, హనుమంతురావు, నిర్మల, రామాదేవి, అబ్దుల్ రఫి, బలరాం, కిరణ్ కుమారి, సీతామహాలక్ష్మీ,రెడ్ అంకయ్య, అపర్ణ,యశోద దేవి,నాసర్ భి, పెద్దబ్బాయి, అనుపమ, సంధ్యారాణి, పూజిత, పోలయ్య లు మరియు విద్యార్థిని,విద్యార్థులు అభినందనలు తెలియజేశారు విద్యార్థులు చదువు లో గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తెస్తున్నారని గ్రామస్థులు, గ్రామ పెద్దలు విద్యార్థుల కు అభినందనలు వెల్లువెత్తారు



## నేటి నుండి పారిశుధ్య పనులు నిలిపివేత



నేటి శుభోదయ వెలుగోడు :నంద్యాల జిల్లా ప్రతినిధి : మార్చ్ 6 న్యూస్ :వెలుగోడు మేజర్ గ్రామ పంచాయతి కార్యాలయములో కాంట్రాక్టు బిల్ కలెక్టరుగా విధులు నిర్వహించుచున్న మిద్ది ఇర్ఫాన్ మరియు కాంట్రాక్టు పారిశుధ్య కార్మికుడిగా విధులు నిర్వహించుచున్న దాసరి శిఖామణి అనే సిబ్బందిని వెలుగోడు పట్టణానినికి చెందినా పోలూరు మక్బూల్ అనే వ్యక్తీ ఇంటి పన్ను వసూలు కొరకు వెళ్ళిన సిబ్బంది పై దౌర్జన్యముగా, దుర్భాషలాడి అవమాన పరచినాడు ఈ విషయము పై స్థానిక పోలీస్ స్టేషన్ నందు కూడా పంచాయితి అభివృద్ధి అధికారి మరియు గ్రామ సర్పంచ్ గారికి తెలియజేసి వారి అనుమతి తో గ్రామ పంచాయతి సిబ్బంది వెల్లి అతని పై పిర్యాదు చేయడమైనది. అయితే సిబ్బంది అవమాణము జరిగినను ఓ స్థానిక నాయకుడు స్టేషన్ లో సంప్రదింపులు జరిపి అతని పై ఎటువంటి చర్య లేకుండా విడిపించడము జరిగినది అందువలన వెంటనే సదరు వ్యక్తి పై చర్య తీసుకొని యెడల గ్రామ పంచాయితి సిబ్బంది పారిశుధ్య పనులు నిలిపివేయడము జరిగినది.ఈ సందర్భంగా ~~. గ్రామ పంచాయతి ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జ.×.ఋ జిల్లా ప్రాధాన కార్యదర్శి జి రామాంజనేయులు చరవాణి ద్వారా శ్రీ పంచాయితి అభివృద్ధి అధికారి, శ్రీ డిప్యూటీ అభివృద్ధి అధికారి, మరియు రాజశ్రీ జిల్లా గ్రామ పంచాయితి అధికారి, నంద్యాల గారికి సదరు విషయము తెలియజేయడమైనది.సదరు వ్యక్తీ పై వెంటనే చర్యలు తీసుకొనకపోతే గ్రామ పంచాయితి సేవలన్నియు నిలిపివేస్తామని తెలిపారు.

## మాచర్ల ఆర్టీసీ బస్టాండ్ నందు మరుగుదొడ్లు నడుపుతూ అధిక డబ్బులు వసూలు



నేటి శుభోదయ 06 పలనాడు జిల్లా మాచర్ల : కాంట్రాక్ట్ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ కుక్కమూడి ప్రసాద్ ఆర్టీసీ డిఎం వీరస్వామికి వినతి పత్రం ఏపీఎస్ఆర్టీసీ మాచర్ల బస్టాండ్ నందు మరుగుదొడ్లు నడుపుతున్న కాంట్రాక్టు సిబ్బంది ప్రయాణికుల వద్ద నుండి అదనపు డబ్బులు వసూలు చేస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ కుక్కమూడి ప్రసాద్ ఆయనను కోరారు.ఈ సందర్భంగా మరుగుదొడ్లకు సంబంధించి పలు సమస్యలను మాచర్ల ఆర్టీసీ డిఎం వీరస్వామి దృష్టికి తీసుకువెళ్లారు. మరుగుదొడ్లు శుభ్రంగా ఉండటం లేదని, వాస్తవంగా మరుగుదొడ్డులోకి వెళ్లి వస్తే ప్రభుత్వపరంగా ఐదు రూపాయలు చెల్లించవలసి ఉంటుందని దీనికి అదనంగా సిబ్బంది 15 రూపాయలు కలిపి మొత్తం 20 రూపాయలు తీసుకుంటున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని మరుగుదొడ్లు ఉన్న రూమ్స్ వద్ద బోర్డ్స్ ఏర్పాటు చేసి రేట్లు వివరాలు పెట్టవలసి ఉన్న అవి కూడా ఏర్పాటు చేయలేదని, దీనివల్ల ప్రయాణికుల వద్ద నుండి మరుగుదొడ్లు నిర్వహిస్తున్న కాంట్రాక్టు సిబ్బంది ఇష్టం వచ్చినట్లు డబ్బులు వసూలు చేస్తున్నారని, ఇదేమని అడిగితే మేము ఇంతే మీరు ఎవరికి చెప్పుకుంటారు చెప్పుకోమని ప్రయాణికులను బెదిరిస్తున్నారని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అవసరమైతే వారి లీజును రద్దు చేయాలని కోరుతూ ఆధారాలతో ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సమస్యపై ఆర్టీసీ డిఎం వీరస్వామి సానుకూలంగా స్పందించి మరుగుదొడ్లు నడిపిస్తున్న కాంట్రాక్ట్ సిబ్బందిపై చర్యలు తీసుకుంటానని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూస్తానని తెలిపారు ఆర్టీసీ డిఎంకు వినతి పత్రం ఇచ్చిన వారిలో ఏపీ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర అధ్యక్షులు గురజాల అప్పారావు, ఏపీ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర ఇన్చార్జి సైకం కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

## యాడికిలో పప్పు సెనగ కొనుగోలు కేంద్రం ప్రారంభం



యాడికి మార్చి 06 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక: మండలంలో యాడికి ప్రాథమిక సహకార పరపతి సంఘం వారు మార్క్ఫెడ్ ద్వారా పప్పు సెనగ కొనుగోలు కేంద్రం ప్రారంభించడం జరిగింది.క్వింటాలు పప్పు సెనగ రూ.5875/- రూపాయలు క్వింటాల్కు తీసుకోవడం జరుగుతుంది. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ఎటువంటి తూకపు తేడాలు లేకుండా మీ బ్యాంకు ఖాతాకే వారం నుండి పది రోజుల లోపు డబ్బులు జమ చేయడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారులు తెలియజేశారు. రైతులు ముందుగా రైతు సేవ కేంద్రంలో రిజిస్ట్రేషన్ చేసుకుంటే మీ మొబైల్ కు ఎన్ని క్వింటాళ్లు కొనుగోలు చేస్తారో మెసేజ్ వస్తుంది, అందుకు అనుగుణంగా సొసైటీ ద్వారా మీకు ఎప్పుడు సెనగలు తీసుకురావాలో తెలియజేస్తారు. ఈ కార్యక్రమానికి సొసైటీ అధ్యక్షులు చలమా రెడ్డి, ఉపాధ్యక్షులు హరి,మండల కన్వీనర్ దడియాల ఆదినారాయణ , వేములపాడు సొసైటీ అధ్యక్షులు నాగమణి రెడ్డి , మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, సొసైటీ సీఈఓ కులశేఖర్ రెడ్డి, కోదూరు నీలకంతారెడ్డి, రూపునేని రాజశేఖర్ చౌదరి, కోపరేటివ్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ రిజిస్టర్ రమణ దేవి, మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా , గ్రామ వ్యవసాయ అధికారి రాంబాబు మరియు రైతులు పాల్గొన్నారు.



## యాడికి మండలంలో పర్యటించిన జాయింట్ కలెక్టర్



యాడికి మార్చి 06 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో అనంతపురం జిల్లా జాయింట్ కలెక్టర్ సచిన్ రెహార శుక్రవారం ప్రజలు విన్నవించుకున్న పలు దరఖాస్తులపై తనిఖీ చేయడం జరిగింది. మండలంలో సోమవారం నాడు నిర్వహించే పీజీఆర్ఎస్ అర్జీలపై, మొటేషన్ దరఖాస్తులు, ఎప్లైన్ దరఖాస్తులు తదితర వాటి గురించి తీసుకున్న చర్యలు నివేదికలను తనిఖీ చేయడం జరిగింది. అనంతరం యాడికి మండలంలోని కమలపాడు మరియు కుందనకోట గ్రామాల్లో గల పంపాడు స్టోరేజ్ ప్రాజెక్టును క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో తాసిల్దార్ ప్రతాప్ రెడ్డి, డిటి రాజ్ కుమార్, మండల అధికారులు పాల్గొనడం జరిగింది..



## శ్రీ రోహిణి విజయ దుర్గ ఆటోమొబైల్స్ అండ్ మెకానిక్ షోరూం ప్రారంభించిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్, రాజానగరం ఎమ్మెల్యే సతీమణి బత్తుల వెంకటలక్ష్మి



కాకినాడ జిల్లా జగ్గంపేట మార్చి 6: నేటి శుభోదయ : జగ్గంపేటలో జే వి ఆర్ సర్కిల్ జాతీయ రహదారి ప్రక్కన టీవీఎస్ షోరూం ఎదురుగా శ్రీ రోహిణి విజయ దుర్గ ఆటోమొబైల్స్ అండ్ మెకానిక్ నూతన షోరూం ప్రారంభోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జగ్గంపేట శాసనసభ్యులు, టీటీడీ బోర్డు సభ్యులు గౌరవ శ్రీ జ్యోతుల నెహ్రూ గారు, కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ , విశిష్ట అతిథులుగా రాజనగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ సతీమణి బత్తుల వెంకటలక్ష్మి, జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్, జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షులు జీనుమణి బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా షాపు యజమాని యల్లపు అశోక్ మాట్లాడుతూ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న జగ్గంపేటలో శ్రీ రోహిణి విజయ దుర్గ ఆటోమొబైల్స్ అండ్ మెకానిక్ షో రూమ్ మా అభిమాన నేతల చేతుల మీదుగా ప్రారంభించుకుందాం అని అందరూ మీ చల్లని దీవెనలు అందించి మా అభివృద్ధి కి సహకరించాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి మూర్తి, నీలం శ్రీను, జంపన రవి వర్మ, పెనగంటి బాబ్జి, పీలా మహేశ్వరరావు, అడబాల కొండబాబు, తదితరులు పాల్గొన్నారు.

# చిక్కవరం సుందరయ్య చెరువులో ప్రమాదవశాత్తు పడి ముగ్గురు విద్యార్థుల మరణించటం తీవ్రంగా కలిచివేసింది

**-విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు**

**-అక్రమ తవ్వకాల వల్ల గన్నవరం నియోజకవర్గంలో గత 4-5 ఏళ్లలో 34 మంది మృతి చెందడం అత్యంత బాధాకరం**

**-అక్రమంగా మట్టి తవ్వేసి ప్రాణాలు తీస్తున్న వారిపై మర్డర్ కేసులు బుక్ చేయాలి**

**-బాపులపాడు లో 53, గన్నవరంలో 28, ఉంగుటూరు 3 చెరువుల చుట్టూ తక్షణమే ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలి**

**-గత ప్రభుత్వం హయాంలో జరిగిన కొండలు, గుట్టల దోపిడీపై మరియు అధికారుల పాత్రపై విచారణ జరగాలి**

**-మరణించిన పిల్లల కుటుంబాలకు ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి**



విజయవాడ, మార్చి 6 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) :అక్రమ తవ్వకాల వల్ల అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారని ఏపీ ప్రభుత్వ విప్ గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం అసెంబ్లీ సమావేశాల అనంతరం మీడియా పాయింట్ వద్ద విలేకరులతో మాట్లాడారు. గడిచిన 21 మాసాలుగా నియోజకవర్గంలో పరిశ్రమలు, సిడాక్, కృష్ణా యూనివర్సిటీ వంటివి తీసుకురావడానికి ఎంతో కష్టపడి పని చేశానని, కొన్ని విషయాలు ఆనందాన్నిచ్చినా మరికొన్ని బాధ కలిగిస్తున్నాయని ఆయన అన్నారు. శాసనసభలో విప్‌గా ఉన్నందున క్వశ్చన్ అవర్‌లో మాట్లాడే అవకాశం ఉండదని, అందుకే జీరో అవర్‌లో గన్నవరం సమస్యలను సభ దృష్టికి తీసుకెళ్లానని చెప్పారు. అయితే, గడిచిన మూడు రోజులుగా ఎమ్మెల్యేగా తాను చాలా బాధపడుతున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెల 3వ తేదీన చిక్కవరం గ్రామంలోని సుందరయ్య చెరువులో పడి ముగ్గురు విద్యార్థులు చనిపోవడం తనను తీవ్రంగా కలిచివేసిందని వెంకట్రావు తెలిపారు. మృతుల్లో 8వ తరగతి చదువుతున్న దుప్పుల వినయ్‌కుమార్ (14), 10వ తరగతి విద్యార్థి బిళ్ళ మోహన్ సాయి (15), మరియు ముచ్చ వెంకట జోసెఫ్ (15) ఉన్నారని పేర్కొన్నారు. ఆ రోజు రాత్రి 10:30 గంటలకు రెండు బాడీలు దొరికితే, మూడో బాడీ 12 గంటల తర్వాత దొరికిందని.. విప్‌గా సభలో బాధ్యతలు ఉండటం వల్ల ఆ రోజున పరామర్శకు వెళ్లలేకపోయానని అన్నారు. చనిపోయిన పిల్లలంతా ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన సెంటరింగ్, రాడ్ బెండింగ్, పెయింటింగ్ పనులు చేసుకునే వారి బిడ్డలని ఆయన తెలిపారు. గత ప్రభుత్వంలో అక్రమంగా చెరువులు, క్వారీలు తవ్వడం వల్లే గత 4-5 ఏళ్లలో 34 మందికి పైగా చనిపోయారని, అందులో 90% విద్యార్థులేనని ఆరోపించారు. దీనికి సమాధానం ఎవరు చెప్పాలని ఆయన ప్రశ్నించారు. గతంలో సావారుగూడెంలో చనిపోయినప్పుడు కలెక్టర్‌తో మాట్లాడి డబ్బులు ఇప్పించానని, కానీ డబ్బుల వల్ల పోయిన ప్రాణం తిరిగిరాదని అన్నారు. ఈ 34 మంది మరణాలు గత పాలకుల శాపమని, వాళ్ల ఉసురు కచ్చితంగా తగులుతుందని వ్యాఖ్యానించారు. ఈ అంశంపై అసెంబ్లీలో మాట్లాడదామంటే మూడు రోజులుగా జీరో అవర్ లేదని, విప్‌గా ఉన్నందున కాలింగ్ అటెన్షన్ ఇచ్చే అవకాశం లేదని, క్వశ్చన్ అవర్‌లో ఇంప్లీడ్ అయ్యే సందర్భం రాలేదని అందుకే మీడియా ముందుకు వచ్చానని చెప్పారు. బాపులపాడులో 53, గన్నవరంలో 28, ఉంగుటూరులో 3 చెరువుల చుట్టూ తక్షణమే ఫెన్సింగ్ ఏర్పాటు చేయకపోతే ప్రజల ప్రాణాలకు ముప్పు ఉంటుందని హెచ్చరించారు. ఈ విషయంలో మైనింగ్ మంత్రికి, జిల్లా కలెక్టర్‌కు అర్జీ ఇచ్చానని, బాధితులకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. అక్రమంగా చెరువులు తవ్విన వారిపై మర్డర్ కేస్ బుక్ చేయాలని డిమాండ్ చేశారు. ఏ గ్రామంలో చెరువు తవ్వడానికి ఎవరు పర్మిషన్ ఇచ్చారో తేలాలన్నారు. గత ఎంఆర్ఓ పాత్రపై విచారణ జరగాలని కోరారు. 30 నుంచి 150 అడుగుల లోతు వరకు అక్రమంగా మట్టి తవ్వేసి విద్యార్థులు చనిపోతుంటే తాను విట్నెస్‌గా ఉండదలచుకోలేదని తెలిపారు. టెక్నాలజీ పెరిగిన ఈ రోజుల్లో చెరువు ఎంత లోతు తవ్వారో కొలవడం కష్టం కాదని,కానీ కొంత మంది అలసత్వం వహిస్తున్నారని.. అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. గన్నవరానికి తనతో సహా 11 మంది ఎమ్మెల్యేలు పనిచేశారని, ఏ ఎమ్మెల్యే చేయని విధంగా గత ఎమ్మెల్యే కొండలను, గుట్టలను మాయం చేశారని విమర్శించారు. గ్రావెల్ అడ్డగోలుగా తవ్వేసి ఆ డబ్బుతో ఏం చేసుకుంటారని అక్రమ మైనింగ్ చేసిన వారిని ప్రశ్నించారు. అమరావతికి గ్రావెల్ ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నామని చెప్పారు. బిఎస్ఆర్ఎల్, ఎన్సిసి, మెగా, ఆర్విఆర్ వంటి కంపెనీలకు ఇచ్చిన 490 ఎకరాల్లో గ్రావెల్ లేదని, అదంతా ముందే అక్రమంగా తవ్వేశారని ఆరోపించారు. గన్నవరం దోపిడీకి గురైందని, అందుకే ఇక్కడికి డిఎంఎఫ్ ఫండ్స్ ఎక్కువగా ఇవ్వాలని కోరారు. ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం రోజున కూడా గన్నవరం వేదికగా మాజీ ఎమ్మెల్యే అనుచరుడు 7 కోట్ల రూపాయల చెక్కు ప్రభుత్వం నుంచి డ్రా అయిందంటే మైనింగ్ మాఫియా ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. అలాగే లక్ష్మీ ఇన్ఫ్రా కంపెనీ నిడమానూరు హైవే వేసేందుకు వాడిన పోలవరం మట్టి, విటిపిఎస్ బూడిద విషయంలో జరిగిన అక్రమాలపై కూడా విచారణ జరగాలని కోరారు. కొండపావులూరులో హౌస్ సైట్స్ పేరుతో 25-30 అడుగుల లోతు వరకు గ్రావెల్ మాయం చేశారని ఆరోపించారు. గుడివాడ, గన్నవరం, పామర్రు మాజీ ఎమ్మెల్యేల ఆస్తుల మీద ఎంక్వైరీ చేస్తే అక్రమాలు తెలుస్తాయని, అవసరమైతే తన ఆస్తుల మీద కూడా విచారణకు సిద్ధమని సవాల్ చేశారు. కొండపావులూరులో 784 ఎకరాల మేర తవ్వకాలు జరిగాయని, దీనిపై విచారణ చేపట్టాలని మంత్రిని, కలెక్టర్‌ను కోరానని చెప్పారు. ఆ పసిపిల్లల ఆత్మశాంతి కోసం ప్రార్థిస్తున్నానని ఆ కుటుంబాలను వ్యక్తిగతంగా ఆదుకుంటానని చెప్పారు. రాబోయే కాలంలో ఇలాంటి ప్రాణనష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని అలానే ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, చెరువులకు ఫెన్సింగ్ వేయాలని కోరారు. మైనింగ్ కంపెనీలు సక్రమంగా పని చేయాలి తప్ప ఎవరి ఉసురు తీయకూడదని యార్లగడ్డ వెంకట్రావు హితవు పలికారు.

## బైక్ దొంగతనం కేసులో ముద్దాయి కి జైలు శిక్ష

కాకినాడ జిల్లా. జగ్గంపేట మార్చ్ 06 నేటి శుభోదయ :జగ్గంపేట పోలీస్ స్టేషన్ కు సంబంధించి.జగ్గంపేట గ్రామంలో ఒక బైకు ,మల్లీ శాల గ్రామంలో ఒక బైకు, జగ్గంపేట ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఒక బైకు దొంగతనం చేసిన ముద్దాయి చంద్రమౌళి అనే వంశీ ఇరవై రెండు సంవత్సరములు నంది. కట్ల విలేజ్ కోరుకొండ మండలశీ అను ఆసామీ కీ ఈ మూడు కేసుల్లో నేరం నిరూపితం అయి నందున . పెద్దాపురం జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి,ఎల్. దేవి రత్న కుమారి.ముద్దాయి కి మొత్తం మూడు కేసుల్లోఓక్కొక్క కేసులో 1 సంవత్సరం జైలు శిక్ష మరియు 1000 రూపాయలు జరిమానా విధించి నారు. ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరఫున (ఏపీపీ) శ్రీమతి ఆకుల లీలా నాగరోజా వాదన లను బలంగా వినిపించారు

## -రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



విజయవాడ, మార్చి 6 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) బీసీ హాస్టళ్లలో మెస్ ఛార్జీలు పెంచే ఆలోచన చేస్తున్నామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి సవిత వెల్లడించారు. పోస్ట్ మెట్రిక్, ప్రీ మెట్రిక్ హాస్టళ్లలో విద్యనభ్యసించే బీసీ విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలనే లక్ష్యంతో ఉన్నామన్నారు. ఏపీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా శుక్రవారం శాసనమండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆమె స్పందిస్తూ, బీసీ హాస్టళ్లలో చదవే విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలన్నది సీఎం చంద్రబాబునాయుడు లక్ష్యమన్నారు. 2014-19లో తరగతల వారీగా మెస్ ఛార్జీలు పెంచిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. 3,4 తరగతులకు 33 శాతం ఛార్జీలు, 5-7 తరగతి పిల్లలకు 67 శాతం, 8-10 తరగతి విద్యార్థులకు 47 శాతం, పోస్ట్ మెట్రిక్ విద్యార్థులకు 33 శాతం మేర మెస్ ఛార్జీలు పెంచామన్నారు. బీసీ హాస్టళ్ల మెస్ ఛార్జీల పెంపు ఆలోచన కూటమి ప్రభుత్వం చేస్తోందన్నారు. ఇదే విషయమై ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడితో చర్చించినట్లు తెలిపారు. హాస్టళ్లలో విద్యనభ్యసించే విద్యార్థులకు ఏ రకమైన పోషకాహారం అందించాలనే విషయమై న్యూట్రిషన్ నిపుణులతో చర్చిస్తున్నామన్నారు. దానికి అనుగుణంగా మెస్ ఛార్జీల పెంపు ఆలోచన చేస్తున్నామని మంత్రి సవిత స్పష్టం చేశారు.

## గాదరాడ గ్రామంలో అత్యంత వైభవంగా శ్రీ.శ్రీ.శ్రీ పోలేరమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు

**- ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాట్లు..**



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలం గాదరాడ గ్రామంలో శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ పోలేరమ్మ అమ్మవారి జాతర అంగరంగ వైభావంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా అమ్మవారి ఆలయం వద్ద రంగు విద్యుత్ దీపాలంకరణలు చలువ పందిళ్ళు మామిడి తోరణాలు స్వాగత ద్వారాలతో అందంగా ముస్తాబు చేశారు. తెల్లవారుజాము నుంచి గ్రామానికి చెందిన ఆడపడుచులు, భక్తులు



పెద్ద సంఖ్యలో అమ్మవారి ఆలయానికి తరలివచ్చి తమ మ్రొక్కులు చెల్లించుకున్నారు. ఈ జాతర మహోత్సవాలలో భాగంగా జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ కో-ఆర్డినేటర్ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి తమ కుటుంబ సభ్యులతో అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం జాతర మహోత్సవాలలో ఏర్పాటు చేసిన గరగల నృత్యాలు, కోలాటం, బోనాల నృత్యాలు, శక్తి వేషాలు భక్తులను ఆకర్శించాయి. ఈ జాతర మహోత్సవంలో కూటమి నాయకులతో పాటు, గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు

## పొంచి ఉన్న ప్రమాదం.

నేటి శుభోదయ వెలుగోడు :నంద్యాల జిల్లా ప్రతినిధి మార్చి 6 న్యూస్ :వెలుగోడు -గుంతకాందాల రహదారిలో ఒన్ ఆర్ కాల్వ సమీపంలో రోడ్డు పై పైప్లైన్ కోసం గుంత తీసి అలానే వదిలేసారు.ఈ గుంత వాహనదారులకు ప్రమాదకరంగా ఉంది. పొలాలకు నీరు వెళ్ళుటకు రైతులు పైప్ లైన్ వేయుటకు ఈ గుంత తీసారని సమాచారం. ఈ గుంత తీసి దాదాపు మూడు నెలలు ఐవుండవచ్చని, పూడ్చక పోవడం తో రాత్రిళ్ళు వాహనదారులు కనుక్కోలేక కింద పడి దెబ్బలు తగిలించుకుంటున్నారు. ప్రమాదకరంగా ఉన్న ఈ గుంతను అధికారులు జోక్యం చేసుకుని, గుంతను పూడ్చి, ప్రమాదాలు జరగకుండా నివారించాలని పలువురు కోరుతున్నారు.

## ఈనెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరిపించాలి

**-- కృష్ణాజిల్లా కలెక్టర్ డి. కే. బాలాజీ**



మచిలీపట్నం మార్చి 6 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) :ఈనెల 8 వ తేదీన అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ నగరంలోని తన క్యాంపు కార్యాలయం నుండి అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహణ ఏర్పాట్లపై వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో జూమ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 8 వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని జిల్లా స్థాయి సమావేశం తో పాటు నియోజకవర్గాల వారీగా ఉత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలన్నారు. ప్రతి నియోజకవర్గానికి జిల్లా స్థాయి అధికారిని నోడల్ అధికారిగా నియమించామన్నారు. ఆ అధికారి స్థానిక ప్రజాప్రతితులు ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో డిఆర్డిఏ ఏపిఎం లు, పోలీసులతో సమన్వయం చేసుకొని సజావుగా కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులను భాగస్వాములు చేయాలన్నారు ముఖ్యంగా మహిళ వ్యాపారవేత్తలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఇందులో భాగంగా వివిధ ప్రభుత్వ శాఖల ప్రదర్శనశాలలు కూడా ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యంగా మహిళా శిశు సంక్షేమ శాఖ హెల్ప్ లైన్ 112 టోల్ ఫ్రీ సర్వీసు, గృహహింస, వన్ స్టాప్ సెంటర్, బాల్యవివాహాల నిరోధక చట్టం తదితర అంశాలతో కూడిన ప్రదర్శనశాల ఏర్పాటు చేయాలన్నారు. అలాగే పోలీస్ శాఖ ముఖ్యంగా శక్తి టీం, మహిళల భద్రత వంటి అంశాలపై ప్రదర్శనశాల ఏర్పాటు చేయాలన్నారు.ఎస్ సి., ఎస్టి, బీసీ మైనారిటీ సంక్షేమ శాఖల రుణాలకు సంబంధించి ప్రదర్శనశాలలు ఏర్పాటు చేయాలన్నారు.బాగా వ్యాపారం చేస్తూ మంచి పేరు తెచ్చుకున్న మహిళ వ్యాపారవేత్తలను వేదిక పైకి ఆహ్వానించి వారి విజయ గాథలను వివరించి వారికి ప్రశంసా పత్రం కూడా అందజేయాలన్నారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ సత్యనారాయణ జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారిణి ఎంఎన్ రాణీ, డి ఆర్ డి ఏ పిడి హరిహరనాథ్ జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారి షాహిద్ బాబు, మెప్మా పిడి సాయిబాబు, ఎల్ డి ఎం రవీంద్రారెడ్డి, పలువురు ఎంపీడీవోలు మునిసిపల్ కమిషనర్లు తదితర అధికారులు పాల్గొన్నారు.

## పుణేలో జరిగిన 'కంప్రెస్డ్ బయోగ్యాస్ కాన్క్లేవ్ 2026'లో పాల్గొన్న బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్ గారు.



బాపట్ల నేటి శుభోదయ మార్చి 6:భారత గ్రీన్ ఎనర్జీ ఫెడరేషన్ ( ఐ .ఎఫ్ .జి .ఈ) ఆధ్వర్యంలో పుణేలో నిర్వహిస్తున్న "కంప్రెస్డ్ బయోగ్యాస్ (సి బి జి ) కాన్క్లేవ్ 2026" ప్రారంభోత్సవ కార్యక్రమానికి గౌరవనీయ లోక్ సభ ప్యానల్ స్పీకర్ మరియు బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు."సమర్థవంతమైన మరియు బలమైన సి .బి.జి ఉత్పత్తి పర్యావరణ వ్యవస్థ వైపు అడుగులు" అనే నినాదంతో రెండు రోజుల పాటు (మార్చి 6-7) సాగే ఈ సదస్సులో, దేశంలో జీవ ఇంధన రంగం ఎదుర్కొంటున్న సవాళ్లు, సాంకేతిక పరిజ్ఞానం మరియు సుస్థిర వ్యాపార నమూనాలపై చర్చించనున్నారు.బాపట్ల ఎంపీ తేనేటి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించడంలో మరియు శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని తగ్గించడంలో కంప్రెస్డ్ బయోగ్యాస్ (సి బి జి) కీలక పాత్ర పోషిస్తుందని ఆయన పేర్కొన్నారు. వ్యవసాయ వ్యర్థాల ద్వారా బయోగ్యాస్ ఉత్పత్తి చేయడం వల్ల రైతులకు అదనపు ఆదాయం లభిస్తుందని, ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తుందని వివరించారు.

## వివేక విద్యాసరం హై స్కూల్ విద్యార్థులకు వెదుళ్ళపల్లి పోలీస్ స్టేషన్ పోలీసు వారి సేవలపై అవగాహన సదస్సు నిర్వహించారు వెదుళ్ళపల్లి ఎస్సై భాగ్యరాజు



బాపట్ల నేటి శుభోదయమార్చి 6 :బాపట్ల జిల్లా ఎస్పీ ఉమామహేశ్వరరావు ఆదేశాల మేరకు సర్కిల్ సిఐ హరికృష్ణ గారి ఆధ్వర్యంలో వెదురుపల్లి ఎస్సై భాగ్యరాజు వెదుళ్ళపల్లి పోలీస్ స్టేషన్ లోని సేవలు పైన విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎస్సై భాగ్యరాజు విద్యార్థుల తో మాట్లాడుతూ విద్యార్థులకు విద్య అనేది ఎంత ముఖ్యమో మన సమాజంలో జరుగుతున్న విషయాల పైన కూడా అవగాహన కలిగి ఉండాలి సైబర్ క్రైమ్, డ్రగ్స్, దిశా చట్టం, మరి కొన్ని అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. .సైబర్ క్రైమ్ ఇటీవల కాలంలో చాలామంది సైబర్ క్రైమ్ పై అవగాహన లేకపోవడం వల్ల ఈ సైబర్ క్రైమ్ వల్ల చిక్కుకుంటున్నారు సైబర్ క్రైమ్ లో బాధ్యతలు ఎక్కువమంది విద్యార్థులు ఉన్నతమైన స్థాయిలో ఉన్న వ్యక్తులు మోసపోవటం జరుగుతుంది . సైబర్ నేరగాళ్లు తెలియని ఫోన్ లింకులు పంపిస్తూ వాటిని ఓపెన్ చేయడం వల్ల మన ఫోన్ హ్యాక్ అయ్యి మన ఫోన్లో ఉన్న సమాచారాన్ని వారి చేతుల్లో పెట్టడం అవుతుంది అందువల్ల తెలియని లింకులు కానీ ఓటీపీలు కానీ మన వ్యక్తిగత సమాచారాన్ని మన ఆధార్ కార్డు నెంబర్ లో ఇటువంటి వాటిని ఎవరికీ తెలియపరచకుండా ఉండాలి. . డ్రగ్స్ అనే వ్యసనం మన జీవితాన్ని నాశనం చేస్తుంది దీనిపైన అందరికీ అవగాహన కలిగి ఉండాలి ఇటీవల కాలం లో చాలామంది విద్యార్థులు డ్రగ్స్ కి బానిస అవుతున్నారు డ్రగ్స్ పైన అవగాహన లేకపోవడం వల్ల దీని ఉచ్చులో చిక్కుకుంటున్నారు విద్యార్థులు ఉన్నతమైన స్థాయిలోకి వెళ్లకపోవటానికి గల కారణాలు డ్రగ్స్ కూడా ఒకటి మీ చుట్టుపక్కల ఎవరన్నా డ్రగ్స్ వాడుతుంటే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించండి . దిశా ఆడపిల్లల్ని ఏడిపించిన పోలీస్ వారికి సమాచారం అందించండి ఆడవాళ్ళ పట్ల ఎవరన్నా అసభ్యకరంగా ప్రవర్తిస్తే వెంటనే మీ మొబైల్ లో దిశ యాప్ లో కంప్లైంట్ చేయవచ్చు అని వెదురుపల్లి ఎస్సై భాగ్యరాజు విద్యార్థులకు చెప్పారు.

## ట్యాంక్ బీడు పులికొండ ఏరియాలో పెద్దపులి సంచరిస్తున్నది... కావున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి... ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



తూర్పుగోదావరి జిల్లా జగ్గంపేట, గోకవరం మార్చి 6: నేటి శుభోదయ :జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జ్యోతుల నెహ్రూ ఒక ప్రకటన విడుదల చేశారు. తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం మల్లవరం సరిహద్దు ప్రాంతంలో ట్యాంక్ బీడు పులికొండ ఏరియాలో పెద్దపులి సంచరిస్తున్నట్టుగా సమాచారం వచ్చిందని కావున మల్లవరం, గోవిందపురం, శివరామపట్నం, సింగరమ్మ చింత, కామరాజుపేట, మల్లిశాల, భావారం తదితర ప్రాంత లతో పాటు గోకవరం, గంగవరం, జగ్గంపేట మండలాల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అదేవిధంగా తమ పశువులను జాగ్రత్తగా చూసుకోవాలని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తెలియజేశారు. తూర్పుగోదావరి, కాకినాడ జిల్లా కలెక్టర్లతో మాట్లాడి అటవీ అధికారులతో సమన్వయంతో అతి తొందరలోనే పులిని బంధించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అప్పటివరకు ఈ ప్రాంతలలో ఉన్న ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి రాత్రులు బయట తిరగకుండా సురక్షితంగా జీవించాలని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఒక ప్రకటన విడుదల చేశారు.

## పరిమితికి మించి ఆటోలో ప్రయాణికులను ఎక్కించడం నేరం....

**చందోలు ఎస్ ఐ మర్రి వెంకట శివకుమార్.......**




బాపట్ల నేటి శుభోదయ మార్చి 6:బాపట్ల జిల్లా ఎస్ పి బి ఉమా మహేశ్వర్ ఆదేశాల మేరకు రోడ్ ప్రమాదాల నివారణ చర్యల్లో భాగంగా బాపట్ల జిల్లా పిట్టల వాని పాలెం మండలం చందోలు పోలీస్ స్టేషన్ పరిధిలోని రెడ్డి పాలెం టోల్ ప్లాజా వద్ద ఎస్ ఐ మర్రి వెంకట శివకుమార్ వాహనాలు తనిఖీ నిర్వహించారు.పరిమితికి మించి ప్రయాణికులును ఆటో లో ఎక్కించడం నేరమని, రోడ్ పై వాహన దారులకు తప్పనిసరిగా రోడ్ భద్రతా నియమాలు పాటించాలని,లేని పక్షం లో అపరాధ రుసుము విధించడమే కాకుండా కఠినంగా శిక్షిస్తామని ఎస్ ఐ మర్రి వెంకట శివకుమార్ హెచ్చరించారు. కార్యక్రమం లో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు......

## నంద్యాలలో ఘనంగా టీడీపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ పుట్టినరోజు వేడుకలు.



నేటి శుభోదయ నంద్యాల : నంద్యాల జిల్లా ప్రతినిధి.నంద్యాల మార్చి 6 న్యూస్ :ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారి ద్వితీయ కుమారుడు, టీడీపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ పుట్టినరోజు వేడుకలు నంద్యాల పట్టణంలో అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. నంద్యాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ (టీడీపీ) ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు ఈ వేడుకల్లో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అభిమానుల కోలాహలం మధ్య ఫయాజ్ గారు కేక్ కట్ చేసి, శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. పుట్టినరోజును పురస్కరించుకుని నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో పార్టీ శ్రేణులు సేవా కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ తన పుట్టినరోజు వేడుకలను ఇంత ఘనంగా నిర్వహించిన నంద్యాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు మరియు అభిమానులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. "మా నాన్నగారు, గౌరవ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారి అడుగుజాడల్లో నడుస్తూ, నంద్యాల ప్రజలకు సేవ చేయడం నా అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు . ప్రజల ఆశీస్సులు, కార్యకర్తల ప్రేమే నాకు శ్రీరామరక్ష అని తెలిపారు ". ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో, యువతను భాగస్వాములను చేస్తూ తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తానని ఫయాజ్ తెలిపారు. నంద్యాల నియోజకవర్గ అభివృద్ధికి, అలాగే పేద ప్రజల సంక్షేమానికి తమ కుటుంబం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, ఈ పుట్టినరోజు తనకు మరింత బాధ్యతను గుర్తు చేసిందన్నారు .ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ యువ నాయకత్వంలో ఫయాజ్ గారు పార్టీ బలోపేతానికి మరియు ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు, పార్టీ అనుబంధ విభాగాల నేతలు మరియు ఫరూక్ గారి అభిమానులు పాల్గొని ఫయాజ్ గారికి ఘనంగా సన్మానం చేశారు.





## వసతి గృహలలో విద్యార్థిని విద్యార్థులు తప్పుదారి పట్టకుండా మంచి చేడుల పై అవగాహన కార్యక్రమం చేపట్టాలి

**కృష్ణాజిల్లా కలెక్టర్ డి. కే. బాలాజీ**



మచిలీపట్నం మార్చి 6 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) జిల్లాలోని అన్ని పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థిని విద్యార్థులు తప్పుదారి పట్టకుండా మంచి చెడుల వ్యవహార శైలిపై పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడుతో కలసి వారి చాంబర్లో బాలబాలికలు, యువత భద్రతపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రాను రాను యువత వ్యవహార శైలి చాలా మార్పు చెంది తప్పుదారి పడుతున్నారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా బాల్య దశలోనే ముఖ్యంగా బాలికలకు మంచిగా తాకడం, చెడుగా తాకడం( గుడ్ టచ్, బ్యాడ్ టచ్) వంటి విషయాల పైన సరైన అవగాహన కలిగించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అన్ని పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో ఉండే విద్యార్థులకు నూటికి నూరు శాతం అర్థమయ్యే విధంగా వాటి గురించి వివరించాలన్నారు. అంతేకాకుండా తొందరపాటు చర్యతో ముందస్తు గర్భధారణ వలన కలిగే ఇబ్బందులు విశదంగా తెలియజేయాలన్నారు.అంతే కాకుండా బాల్య వివాహాలు కూడా చేసుకోరాదని దాని వలన కలిగే నష్టాలను, ఆరోగ్య సమస్యలను వివరించాలన్నారు. జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు మాట్లాడుతూ తల్లిదండ్రులకు తమ పిల్లలపై సరైన పర్యవేక్షణ లేకపోవడంతో వారు తప్పుదారి పడుతున్నారన్నారు. ముఖ్యంగా బాలికలు విషయంలో చాలా జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. ఇటువంటివి పునరావృతం కాకుండా నియంత్రించేందుకు జిల్లా విద్యాధికారీ వారానికి 3 రోజుల చొప్పున 10 రోజుల షెడ్యూల్ తయారు చేయాలని ఆ షెడ్యూల్ ప్రకారము ఏ రోజు ఏ పాఠశాలలో సంబంధించిన విద్యా, వైద్య , పోలీసు తదితర సంబంధిత శాఖల అధికారులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులలో కూడా మార్పు రావాలని తమ పిల్లల బంగారు భవిష్యత్తుకు వారు తోడ్పడే విధంగా జిల్లా యంత్రాంగంతో సహకరించాలన్నారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం లో విద్యార్థుల బాగోగుల గురించి సరైన అవగాహన కలిగించాలన్నారు. వసతి గృహాలకు సెలవులు ఇచ్చినప్పుడు విద్యార్థులు వారి స్వగ్రామం వెళ్లే ముందు తల్లిదండ్రుల సమక్షంలో ముందస్తు గర్భధారణ, ఫోక్సో చట్టం బాల్యవివాహాల నిరోధక చట్టం గురించి క్షుణ్ణంగా వివరించాలన్నారు.అధికారులందరూ చొరవ తీసుకొని సమన్వయంతో కొంతకాలం అవగాహన తరగతులు నిర్వహిస్తే ఫోక్సో బాల్యవివాహాలు వంటి నేరాలు తగ్గుతాయన్నారు. పాఠశాల విద్యార్థినులకు బాలికలు మంచిగా తాగడం, చెడుగా తాకడం అనే విషయాల పైన స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. దానిని గుర్తించి ఎలాంటి భయం లేకుండా తల్లిదండ్రులకు గాని ఉపాధ్యాయులకు గాని ధైర్యంగా చెప్పే విధంగా వారిని చైతన్య పరచాలన్నారు. చదువు అందరికీ ముఖ్యమని, బాలికలు మధ్యలో చదువును ఆపకుండా దాని యొక్క విలువను కూడా తెలియజేయాలన్నారుముందస్తు గర్భధారణ వలన కలిగే ప్రతికూల పరిస్థితులను తెలియజేయాలన్నారు ముఖ్యంగా ఆర్థిక , సామాజిక ఇబ్బందులు వివరించాలన్నారు బాలికలు గాని, యువతులుగాని ఎవరికైనా అవసరం అయితే 112 అనే హెల్ప్ లైన్ నెంబర్ కు గాని, 1098 చైల్డ్ కేర్ నెంబర్కు గాని ఫోన్ చేసి వారి ఇబ్బందులను తెలియజేయాలన్నారు అటువంటి వారికి రక్షణ కల్పించి అన్ని విధాలా ఆదుకుంటామన్నారు.ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్య అధికారి సరళ కుమారి, డీఈవో సుబ్బారావు, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ యుగంధర్, బీసీ సంక్షేమ సాధికారత అధికారి రమేష్ , కార్మిక శాఖ సహాయ కమిషనర్ విష్ణు, ఐసిడిఎస్ పీవో విజయలక్ష్మి, డి సి ఆర్ బి సి ఐ పెద్దిరాజు, ఇంటర్ విద్యాశాఖ ఏజీఎంసి నాగ రవి తదితర అధికారులు పాల్గొన్నారు.



## అపరిచిత వ్యక్తులతో అప్రమత్తతతో ఉండాలి

**--టూ టౌన్ సి. ఐ. హనీష్**



గుడివాడ, మార్చి 6 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) తమ వద్ద ఉన్న విలువైన వస్తువులు, నగలు, మొబైల్ ఫోన్లు, నగదు వంటి వాటిని జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని టూ టౌన్ సి. ఐ. జె. ఆర్. కె. హనీష్ సూచించారు. శుక్రవారం బస్టాండ్లో ప్రజల భద్రత దృష్ట్యా ప్రయాణికులతో సమావేశమై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.బస్ స్టాండ్ వంటి రద్దీ ప్రదేశాలలో దొంగతనాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉండటంతో అపరిచిత వ్యక్తులపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ప్రయాణ సమయంలో బ్యాగులు, పర్సులు, మొబైల్ ఫోన్లు వంటి వస్తువులను నిర్లక్ష్యంగా ఉంచకుండా జాగ్రత్తగా చూసుకోవాలని, ఎవరైనా అనుమానాస్పదంగా తిరుగుతూ కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.మహిళలు, వృద్ధులు మరియు చిన్నారులతో ప్రయాణించే వారు ప్రత్యేకంగా జాగ్రత్తలు తీసుకోవాలని, బస్ ఎక్కేటప్పుడు మరియు దిగేటప్పుడు తొందరపడకుండా తమ వస్తువులు సురక్షితంగా ఉన్నాయా లేదా అన్నది చూసుకోవాలని చెప్పారు. అలాగే ఎవరికైనా తమ వస్తువులు పోయినట్లు గమనించిన వెంటనే సమీపంలోని పోలీసు సిబ్బందిని సంప్రదించాలని సూచించారు.ఈ అవగాహన కార్యక్రమం ద్వారా ప్రజలు తమ వ్యక్తిగత భద్రతపై మరింత జాగ్రత్తగా ఉండాలని, పోలీసులతో సహకరించి నేరాలను అరికట్టడంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్. ఐ. శిరీష,పోలీసు సిబ్బంది, ప్రయాణికులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వైద్య శాఖామంత్రి సత్య కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసిన హెచ్.ఆర్.డి.ఏ. స్టేట్ మెడికల్ కౌన్సిల్ నెంబర్ బొల్లా మౌనిక..

**- హెచ్.ఆర్.డి.ఏ. స్టేట్ మెడికల్ కౌన్సిల్ నెంబర్ బొల్లా మౌనికను అభినందించిన మంత్రి సత్య కుమార్..**



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);రాష్ట్ర వైద్య శాఖామంత్రి సత్య కుమార్ ని హెచ్.ఆర్.డి.ఏ. స్టేట్ మెడికల్ కౌన్సిల్ నెంబర్ బొల్లా మౌనిక మర్యాదపూర్వకంగా కలిశారు. హెచ్.ఆర్.డి.ఏ. స్టేట్ మెడికల్ కౌన్సిల్ మెంబర్గా డాక్టర్ బొల్లా మౌనిక ఫిబ్రవరి 10 న, జరిగిన ఎలక్షన్స్లో గెలుపొందారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రధమంగా ఆర్యవైశ్య మహిళ బొల్లా మౌనిక ఎన్నుక కావడం పట్ల వైద్యశాఖ మంత్రి సత్య కుమార్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసిన డాక్టర్ లందరికీ అభినందనలు తెలిపారు. రాజమహేంద్రవరానికి చెందిన ఆర్యవైశ్య మహాసభ తూర్పుగోదావరి జిల్లా వాణిజ్య విభాగం ప్రెసిడెంట్ నల్లమిల్లి సుబ్బారావు కోడలు కావడంతో డాక్టర్ మౌనికకు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తున్నారు.త్వరలోనే బాధ్యతలు కేటాయించడం జరుగుతుందని మంత్రి హామీ ఇచ్చారని ఒక ప్రకటనలో తెలిపారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి తిరుణాల లో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.



బాపట్ల నేటి శుభోదయమార్చ్ 6 :బాపట్ల జిల్లా బాపట్ల టౌన్ మున్నంవారిపాలెం లోని శ్రీ గోపాలయ్య సమేత శ్రీ లక్ష్మి తిరుపతమ్మ తల్లి తిరునాళ్ల కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ శాసనసభ ఉపసభాపతి మరియు వైఎస్ఆర్సిపి బాపట్ల నియోజకవర్గం సమన్వయకర్త కోన రఘుపతి.

## ఉడుములపాడు గ్రామ చెరువులో జంగిల్ క్లియరెన్స్ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమం



నేటి శుభోదయ / డోన్ నియోజకవర్గ ప్రతినిధి :డోన్ నియోజకవర్గం ఉడుములపాడు గ్రామ చెరువులో జంగిల్ క్లియరెన్స్ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి హాజరై పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, చెరువులు మరియు నీటి వనరుల అభివృద్ధి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఎంతో ముఖ్యమని తెలిపారు. చెరువులో పెరిగిన అడవి మొక్కలను తొలగించడం ద్వారా చెరువు నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుందని, రైతులకు సాగునీటి సౌకర్యం మెరుగుపడుతుందని అన్నారు.ప్రభుత్వం చెరువుల పునరుద్ధరణకు నీటి వనరుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా రైతులకు ప్రయోజనం కలిగే విధంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

## - టీడీపీకి కార్యకర్తలే నిజమైన హీరోలు

**- స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపు బాధ్యత మీదే**

**ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత టిడిపి కార్యకర్తలే బ్రాండ్ అంబాసిడర్లుగా నిలవాలి**

**- పార్టీ అభ్యున్నతికి మీరే స్ఫూర్తిగా నిలవాలి**

**- రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యాలయంలో టీడీపీ కమిటీ సభ్యులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి**



పుట్టపర్తి, నేటి శుభోదయ ::: తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే నిజమైన హీరోలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి కార్యకర్తల కృషియే ప్రధాన కారణం అన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టిన టీడీపీ కార్యకర్తల సేవలను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రత్యేకంగా అభినందిస్తూ వారిని ప్రశంసించారు. విజయవాడ లోని మంగళగిరి టీడీపీ కార్యాలయంలో రాష్ట్రంలోని నియోజవర్గాల వారిగా ఎంపిక చేసిన టీడీపీ మండల కమిటీ సభ్యులతో శుక్రవారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో భాగంగా పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ,స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీల అభ్యర్థుల గెలుపుకు కీలక పాత్ర పోషించాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి టీడీపీ కమిటీ సభ్యులకు సూచించారు. పార్టీ అభ్యున్నతికి కార్యకర్తలే నిజమైన హీరోలని ఆయన అన్నారు. ప్రస్తుతం రాబోయే కార్పొరేషన్ మున్సిపల్ జిల్లా పరిషత్ మండల పరిషత్ పంచాయతీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులే గెలుపొందేలా క్షేత్రస్థాయిలో పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వ హయాంలో చేసిన ఆర్థిక విధ్వంసం తో పాటు రాష్ట్ర వెనుకబాటుకు కారణమైన విధానాలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కూటమి ప్రభుత్వ అభివృద్ధికి టిడిపి కార్యకర్తలే గ్రామాల్లో బ్రాండ్ అంబాసిడర్లుగా పని చేయాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పిలుపునిచ్చారు.



## - నేడు ఢిల్లీకి వెళ్లనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**- ఢిల్లీలో జరిగే ప్రతిష్టాత్మక రైసినా డైలాగ్ 2026 సదస్సుకు హాజరై ప్రసంగించనున్న సీఎం**




అమరావతి, నేటి శుభోదయ ::: భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ- అబ్జర్వర్ రీసెర్చ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైసినా డైలాగ్ సదస్సు జరగనుంది. శనివారం ఉదయం 10.50 గంటలకు ఢిల్లీ బయల్దేరి వెళ్లనున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు. మద్యాహ్నం 2 గంటలకు ప్రగతి మైదాన్‌లోని భారత్ మండపంలో రైసినా డైలాగ్ 2026 సదస్సుకు హాజరుకానున్నారు రైసినా డైలాగ్ సదస్సుకు హాజరు కానున్న ఫిన్లాండ్ దేశాధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్ సహా 110 దేశాలకు చెందిన 2,700 మంది ప్రతినిధులు పాల్గొంటారు. 'జియో పాలిటిక్స్- జియో ఎకనామిక్స్' అంశం ఆధారంగా ఈ సదస్సులో సాగనున్న చర్చలు.సాంకేతికత- సుపరిపాలన-భవిష్యత్ అనే అంశాలపై కీలక ఉపన్యాసం చేయనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు.రియల్ టైమ్ గవర్నెన్స్, డేటా ఆధారిత విధాన నిర్ణయాలు, డిజిటల్‌గా పౌర సేవలు అంశాలను వివరించనున్న సీఎం.అడ్వాన్స్‌డ్ మాన్యుఫాక్చరింగ్ డెస్టినేషన్‌గా ఏపీని తీర్చిదిద్దేందుకు అనుసరిస్తున్న నిర్ణయాలను తెలుపనున్న ముఖ్యమంత్రి.

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక



# ఫైనల్‌గా మృణాల్ ఠాకూర్‌కు జత కుదిరింది



సినిమాలో ఎప్పుడైనా, ఏదైనా జరగవచ్చు. ఊహించని కాంబో సెట్ కావచ్చు. ఇందుకు తాజా ఉదాహరణ నటి మృణాల్ ఠాకూర్‌నే. తెలుగులో సీతారామం అనే ఒక్క చిత్రంతో దక్షిణాదిలో పాపులర్ అయిన ఈ ఉత్తరాది బ్యూటీకి భారీగానే ఛాన్స్‌లు వచ్చాయి. ఆ తరువాత కొన్ని తెలుగు చిత్రాల్లో నటించినప్పటికీ.., హాయ్ నాన్న చిత్రం మినహా ఏదీ ఆశించిన విజయాలను అందుకోలేదు. దీంతో అవకాశాలు ముఖం చాటేశాయనే చెప్పాలి. ప్రస్తుతం ఈ అమ్మడు తెలుగులో నటించిన డెకాయిట్ చిత్రం షూటింగ్‌ను పూర్తి చేసుకుని త్వరలో తెరపైకి రావడానికి సిద్ధం అవుతోంది. ఇకపోతే అట్లీ దర్శకత్వంలో అల్లు అర్జున్ హీరోగా నటిస్తున్న పాన్ ఇండియా చిత్రంలో ఒక నాయకిగా ఈ బ్యూటీ నటిస్తున్నారు. ఆ చిత్రం మాత్రమే చేతిలో ఉంది.

హిందీలో కొన్ని చిత్రాల్లో నటిస్తున్నా, తమిళంలో అవకాశాలు దోబూసులాడుతూనే ఉన్నాయి. ఈ మధ్య నటుడు ధనుష్‌తో ప్రేమాయణం అంటూ ప్రచారం సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దాన్ని ఈమె కొట్టి పారేశారు కానీ, ధనుష్‌కు జంటగా ఒక చిత్రంలో నటించడానికి సిద్ధం అవతున్నారనే ప్రచారం మాత్రం జరిగింది.అయితే అది ఇప్పటి వరకూ ఫైనలైజ్ కాలేదు. ఇలాంటి పరిస్థితుల్లో మరో సంచలన నటుడు శింబుతో జత కట్టే అవకాశాన్ని అందుకున్నారన్నది తాజా సమాచారం. శింబు ప్రస్తుతం వెట్రిమారన్ దర్శకత్వంలో అరసన్ అనే చిత్రంలో నటిస్తున్న విషయం తెలిసిందే. ఉత్తర చెన్నై నేపథ్యంలో సాగే గ్యాంగ్‌స్టార్ కథాంశంతో కూడిన ఈ చిత్ర షూటింగ్ ఇప్పటికే ఒక షెడ్యూల్‌ను పూర్తి చేసుకుంది.

కాగా శింబు మరో చిత్రానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఇంతకు ముందు ఓ మై కడవులే, డ్రాగన్ వంటి సక్సెస్‌ఫుల్ చిత్రాలను తెరకెక్కిన అశ్వద్ మారిముత్తు తాజాగా దర్శకత్వం వహించినున్న చిత్రంలో శింబు నటించనున్నారు. దీన్ని ఏజీఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ నిర్మించనుంది. కాగా ఇందులో నటుడు సంతానం ముఖ్య భూమికను పోషించనున్నారని సమాచారం. ఈ చిత్రానికి అనిరుధ్ సంగీతాన్ని అందించనున్నారు. కాగా ఇందులో నాయకిగా నటి మృణాల్ ఠాకూర్ నటించనున్నారన్నది తాజా సమాచారం. అరసన్ చిత్రాన్ని పూర్తి చేసిన తరువాత శింబు ఈ చిత్రంలో నటించడానికి రెడీ అవుతారట. మొత్తం మీద చాలా కాలం పోరాటం తరువాత మృణాల్‌కు కోలీవుడ్ ఎంట్రీ షురూ అయ్యిందన్నమాట.

# 'ఇష్టమొచ్చినట్లు రాసేస్తున్నారు'.. తనికెళ్ల భరణి వీడియో రిలీజ్



సోషల్ మీడియా గురించి టాలీవుడ్ నటుడు తనికెళ్ల భరణి మాట్లాడారు. తనికెళ్ల భరణి ఆస్తులు చూస్తే మీరంతా షాక్ అని ఒకరు [illegible] రాసుకొచ్చారు. నిజంగా అది చూశాకా నేనే షాకయ్యా.. ఇంటిముందు అరడజన్ కార్లు కూడా ఉన్నాయని చూపించాడు. అదంతా చూసి మేము నవ్వుకున్నామని తెలిపారు. ఇప్పుడు ఒకదేశంపై యుద్ధం జరుగుతోంది.. నేను ఒక దేశానికి సపోర్ట్ చేస్తున్నట్లు.. ఒక వర్గానికి మద్దతుగా చేస్తున్నట్లు ఇష్టమొచ్చినట్లు పెట్టేస్తున్నారని తనికెళ్ల భరణి అన్నారు. నేను అన్ని వర్గాలు, మతాలను గౌరవిస్తానని.. ఎవరికీ వ్యతిరేకం కాదని అన్నారు. నేను ఎప్పుడు ఇలాంటివి చేయలేదని.. భవిష్యత్తులో చేయనని తెలిపారు. ఇవీ చూసి నా మిత్రులు, శ్రేయోభిలాషులు బాధపడి ఉంటారని వెల్లడించారు. దయచేసి ఇలాంటి వాటిని ఎంకరేజ్ చేయొద్దు.. స్పందించవద్దని తనికెళ్ల భరణి కోరారు.

## నటుడు శివాజీ రాజా కుటుంబంలో విషాదం



టాలీవుడ్ ప్రముఖ నటుడు శివాజీ రాజా తండ్రి జి. రామరాజు(85) అనారోగ్యంతో కన్నుమూశారు. కుటుంబ సభ్యులు తెలుపుతున్న ప్రకారం ఆయన కొంత కాలంగా తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతున్నట్లు తెలిసింది. వృద్ధాప్యం కారణంగా చికిత్స కూడా ఆయన శరీరం సహకరించకపోవడంతో హైదరాబాద్ మధురానగర్‌లోని తన స్వగృహంలో తుదిశ్వాస విడిచారు. రామరాజు అంత్యక్రియలు నేడు మధ్యాహ్నం 3 గంటలకు జూబ్లీహిల్స్‌లోని మహాప్రస్థానంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆయన మరణవార్త తెలిసిన తర్వాత శివాజీకి ఫోన్ కాల్ ద్వారా తన కుటుంబ సభ్యులు, సినీ ప్రముఖులు మాట్లాడి ధైర్యం చెప్పారు.

# విజయ్, రష్మికల రిసెప్షన్.. ఫ్యాన్స్‌కు విజ్ఞప్తి



విజయ్ దేవరకొండ , రష్మికల వివాహం ఫిబ్రవరి 26న ఘనంగా జరిగిన విషయం తెలిసిందే. ఉదయ్‌పూర్‌లో కొద్దిమంది సమక్షంలో వారిద్దరు వివాహం చేసుకున్నారు. అయితే, పరిశ్రమలోని ప్రముఖులతో పాటు పలు రాజకీయ నాయకుల కోసం హైదరాబాద్‌లో గ్రాండ్‌గా రిసెప్షన్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కూడా కొద్దిమంది మాత్రమే పాల్గొననున్నారు. తాజాగా విరోష్ జోడి తమ ఫ్యాన్స్‌కు, ఈ వేడుకకు హాజరయ్యే అతిథులకు విజ్ఞప్తి చేస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు. మార్చి 4న సాయంత్రం జరిగే రిసెప్షన్ వేడుకకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఆహ్వానం అందిన అతిథులు మాత్రమే హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు. ఆహ్వానం లేకుండా ఇతరులు ఈ వేడకకు వచ్చి ఇబ్బంది పడొద్దని ప్రకటనలో పేర్కొన్నారు. విజయ్, రష్మిక రిసెప్షన్ కోసం సినీ ప్రముఖులతో పాటు రాజకీయ నాయకులు కూడా హాజరు కానున్నారు. ఈ నేపథ్యంలో కట్టుదిట్టమైన భద్రతను పోలీసులు ఏర్పాట్లు చేస్తున్నారు. పోలీస్‌ల ఆంక్షల నేపథ్యంలో ఆహ్వానం లేకుండా ఇతరులు, అభిమానులు ఈ కార్యక్రమానికి రావొద్దని, వచ్చి ఇబ్బందుల పాలు కావద్దని విరోష్ జంట కోరింది. మీ క్షేమమే మాకు ముఖ్యమని, మీరు ఎక్కడున్నా మీ బ్లెస్సింగ్స్ ఉంటాయని ఆశిస్తున్నట్లు టీమ్ తెలిపింది.

# నటీనటులు.. వస్తువులం కాదంటున్న హీరోయిన్



**సప్తమి గౌడ ఈ సమస్యను మరోసారి తెరపైకి తెచ్చి, మహిళా నటీమణులందరూ ఈ విషయంలో ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు.**

కాంతార మూవీతో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న కన్నడ నటి సప్తమి గౌడ తాజాగా ఒక ముఖ్యమైన సామాజిక అంశంపై గళం విప్పారు. సినిమా ఫంక్షన్లు, ఆడియో లాంచ్‌లు, ప్రమోషనల్ ఈవెంట్స్ లాంటి పబ్లిక్ వేదికలలో హీరోయిన్లు, ఇతర నటీమణుల పట్ల కొంతమంది ఫోటోగ్రాఫర్లు, కెమెరా ఆపరేటర్లు ప్రవర్తిస్తున్న తీరును ఆమె తీవ్రంగా ఖండించారు. ఈ విషయంపై తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ద్వారా సుదీర్ఘమైన పోస్ట్ షేర్ చేసి వార్తల్లో నిలిచారు. ఇకపై పెద్దతెర-బుల్లితెరకు స్టార్లతో పనే లేదు! జూమ్ చేసి ఫోటోలు తీస్తున్నారు పబ్లిక్ ఈవెంట్లలో తాము పాల్గొంటున్నది తమ వృత్తి పరమైన బాధ్యతల కోసం, కానీ కొందరు కెమెరామెన్‌లు అవసరం లేని విధంగా శరీర భాగాలపై జూమ్ ఇన్స్ చేస్తూ చిత్రీకరిస్తున్నారని సప్తమి గౌడ తన పోస్ట్‌లో స్పష్టంగా పేర్కొన్నారు. సినీ ఇండస్ట్రీలోని మహిళలందరి తరపున తాను మాట్లాడుతున్నానని, తమ పనిని, తమ టాలెంట్ ను ఫోకస్ చేయకుండా, అసంబద్ధంగా బాడీ పార్ట్‌లపై జూమ్ చేస్తూ ఫోటోలు, వీడియోలు తీస్తున్నారని, అది తమకు అసౌకర్యాన్ని కలిగించడమే కాకుండా అవమానంగా అనిపిస్తుందని ఆమె పేర్కొన్నారు. ఇటువంటి చర్యలు ఏ మాత్రం సహించరానివని సప్తమి స్పష్టం చేశారు. ప్రొఫెషనలిజం పాటించాలని కోరిన సప్తమి తాము ఇక్కడ ఉన్నది తమ నటన కోసం, తమ వృత్తి కోసమని, గౌరవప్రదమైన హద్దులను దాటి ప్రవర్తించడం సభ్యత కాదని, ఇది తమ హుందాతనాన్ని దెబ్బతీసే చర్య అని ఆమె తన నోట్ లో పేర్కొన్నారు. మీడియా ప్రతినిధులు ప్రొఫెషనలిజం పాటిస్తూ కనీస గౌరవం ఇవ్వాలని సప్తమి కోరారు. తన పోస్ట్‌కు నటీనటులం.. వస్తువులం కాదు(ూఛ్శీతీం అశీ శీఎయవఛ్ం) అనే క్యాప్షన్ జతచేయడం ద్వారా ఈ సందేశాన్ని మరింత బలంగా తెలియజేశారు.ఇప్పటికే నోరు విప్పిన పలువురు సెలబ్రిటీలు ఈ సమస్య కొత్తది కాదని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే పలువురు బాలీవుడ్ నటీమణులు కూడా పాపరాజీల ప్రవర్తనపై ఆందోళన వ్యక్తం చేశారు. జాన్వీ కపూర్, మృణాల్ ఠాకూర్, నోరా ఫతేహి లాంటి సెలబ్రిటీలు గతంలోనే ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ, సోషల్ మీడియాలో వ్యూస్ కోసం అసభ్యకరంగా చిత్రీకరిస్తున్న వీడియోలను తప్పుబట్టారు. డ్రెస్సింగ్ స్టైల్, నడక లాంటి అంశాలను కావాలని హైలైట్ చేస్తూ తీసిన క్లిప్‌లు వైరల్ కావడం పట్ల వారు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమస్యను మరోసారి తెరపైకి తెచ్చి, మహిళా నటీమణులందరూ ఈ విషయంలో ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. పరిశ్రమలో మహిళల పట్ల గౌరవం పెరగాలని, పబ్లిక్ వేదికలలో కనీస నైతిక ప్రమాణాలు పాటించాల్సిన అవసరం ఉందని ఆమె సందేశం స్పష్టం చేస్తున్నారు. కెరీర్ పరంగా చూస్తే, సప్తమి గౌడ పలు సినిమాలతో ఆడియన్స్ ను అలరించారు. రీసెంట్ గా రిలీజైన ది రైజ్ ఆఫ్ అశోక మూవీతో కూడా ఆమె ఆడియన్స్ ప్రశంసలు అందుకున్నారు. నటిగా ఎదుగుతున్న ఈ దశలోనే ఆమె పరిశ్రమలో మహిళల గౌరవంపై బహిరంగంగా మాట్లాడటం ప్రాధాన్యత సంతరించుకుంది.

# బ్లాక్ అండ్ వైట్ లో మృణాల్ అందాలు..

**పట్టుచీరలో ఇక తాజాగా ఈ సినిమా నుండి ఒక బ్యూటిఫుల్ సాంగ్‌ను మేకర్స్ విడుదల చేసిన సంగతి తెలిసిందే.**




**టాలీవుడ్ యంగ్ బ్యూటీ మృణాల్ ఠాకూర్ తన క్లాసిక్ లుక్స్‌తో మరోసారి సోషల్ మీడియాను షేక్ చేస్తోంది.**

సీతారామం మూవీతో అందరికి పరిచయం అయిన ఈ ముద్దుగుమ్మ తాజాగా షేర్ చేసిన బ్లాక్ అండ్ వైట్ ఫోటోలు నెటిజన్ల మనసు దోచుకుంటున్నాయి. పట్టుచీరలో ముఖానికి నల్లటి బొట్టు, మెడలో సంప్రదాయ ఆభరణాలతో మృణాల్ ఒక దేవతలా మెరిసిపోతోంది. ఈ ఫోటోషూట్ చూస్తుంటే పాతకాలపు హీరోయిన్లను గుర్తు చేస్తోందంటూ అభిమానులు కామెంట్లతో ముంచెత్తుతున్నారు. ఆ విశేషాలు ఇప్పుడు చూద్దాం.. ౣాశ్రీంశీ =ఋుూ - జిమ్‌లో టోన్డ్ బాడీ కోసం సంయుక్త కష్టం చూసారా? క్లాసిక్ లుక్‌లో మృణాల్ మ్యాజిక్.. వైరల్ అవుతున్న ఫోటోలు: మృణాల్ ఠాకూర్ ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ తన లేటెస్ట్ ఫ్యాషన్ ట్రెండ్స్‌ను పంచుకుంటుంది. అయితే, ఈసారి ఆమె ఎంచుకున్న బ్లాక్ అండ్ వైట్ థీమ్ మాత్రం నెక్స్ట్ లెవల్‌లో ఉంది. పట్టుచీర కట్టుకుని, కళ్ళలో ఒక రకమైన ఇంటెన్సిటీతో ఆమె ఇచ్చిన ఫోజులు ఫ్యాన్స్‌ను కట్టిపడేస్తున్నాయి. రంగుల ప్రపంచంలో బ్లాక్ అండ్ వైట్ ఫోటోలకు ఉండే విలువే వేరు, అది మృణాల్ లాంటి అందగత్తెకు తోడైతే ఇక చెప్పక్కర్లేదు. ఈ ఫోటోలు చూసిన వారంతా "అచ్చం పాతకాలపు బొమ్మలా ఉంది" అంటూ ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు - చీరకట్టులో గ్లామర్ డోస్ పెంచేసిన ప్రభాస్ బ్యూటీ! అడివి శేష్-మృణాల్ జంటగా : టాలీవుడ్ టాలెంటెడ్ హీరో అడివి శేష్ మరియు మృణాల్ ఠాకూర్ తొలిసారి జంటగా నటిస్తున్న చిత్రం 'డెకాయిట్'. ఇక తాజాగా ఈ సినిమా నుండి ఒక బ్యూటిఫుల్ సాంగ్‌ను మేకర్స్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. అడివి శేష్ మార్క్ యాక్షన్ మరియు మృణాల్ మార్క్ ఎమోషన్ కలిపి ఈ సినిమాను చాలా ఇంట్రెస్టింగ్‌గా తెరకెక్కించారు. వీరిద్దరి మధ్య కెమిస్ట్రీ ఈ సినిమాలో మేజర్ హైలైట్ కాబోతోందని విడుదల ఐన పాట చుస్తే అర్థమవుతోంది. ఏప్రిల్ 10న థియేటర్లలోకి 'డెకాయిట్' గర్జన: ఈ సినిమా ఎప్పుడెప్పుడు వస్తుందా అని ఎదురుచూస్తున్న అభిమానులకు ఇంకొంత కాలం వేటింగ్ తప్పదు. ఇక 'డెకాయిట్' సినిమాను ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ కానుంది. ఇది ఒక గ్రిప్పింగ్ యాక్షన్ డ్రామాగా రూపొందుతోంది. అడివి శేష్ అంటేనే ఒక మినిమం గ్యారెంటీ కథ ఉంటుందని అందరికీ నమ్మకం, దానికి తోడు మృణాల్ ఠాకూర్ లాంటి పర్ఫార్మెన్స్ ఓరియెంటెడ్ నటి తోడవడంతో అంచనాలు భారీగా పెరిగాయి. వేసవి కానుకగా రాబోతున్న ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ప్రభావాన్ని చూపుతుందో చూడాలి..

# బాలయ్యను ఒప్పించిన ఒకే ఒక్కడు!

**సూపర్‌స్టార్ రజనీకాంత్ ఈ మధ్య యంగ్ డైరెక్టర్లతో వర్క్ చేయడం మొదలు పెట్టారు. గతంలో 40 ఏళ్లు పైబడిన డైరెక్టర్లతో మాత్రమే వర్క్ చేస్తూ వచ్చిన రజనీ ఇప్పుడు పంథా మార్చుకున్నారు.**



సూపర్‌స్టార్ రజనీకాంత్ ఈ మధ్య యంగ్ డైరెక్టర్లతో వర్క్ చేయడం మొదలు పెట్టారు. గతంలో 40 ఏళ్లు పైబడిన డైరెక్టర్లతో మాత్రమే వర్క్ చేస్తూ వచ్చిన రజనీ ఇప్పుడు పంథా మార్చుకున్నారు. యంగ్ అండ్ డైనమిక్ డైరెక్టర్లకే ప్రాధాన్యత నిస్తూ సినిమాలు చేస్తున్నారు. 35, 36 ఏళ్ల ఏజ్ ఉన్న యంగ్ డైరెక్టర్లతో ప్రస్తుతం సూపర్ స్టార్ సినిమాలు చేస్తున్నారు. ఇదే ఫార్ములాని ఇప్పుడు మెగాస్టార్ చిరంజీవి కూడా ఫాలో అవుతున్న విషయం తెలిసిందే. బాబి కొల్లితో చేస్తున్న యాక్షన్ డ్రామా తరువాత యంగ్ అండ్ ఎనర్జిటిక్ డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెలతో ఓ హైవోల్టేజ్ యాక్షన్ డ్రామాకు చిరు శ్రీకారం చుట్టనున్న విషయం తెలిసిందే. ఈ జాబితాలోకి బాలయ్య కూడా.. ఇప్పుడు ఈ జాబితాలోకి నందమూరి బాలకృష్ణ కూడా చేరుతున్నాడు. గత కొంత కాలంగా నలభై ఏళ్లు పైబడిన డైరెక్టర్లతో మాత్రమే వర్క్ చేస్తూ వచ్చారు. అయితే ఇప్పుడు ట్రెండ్ మారింది. మారిన ట్రెండ్‌కు అనుగునంగా బాలయ్య యంగ్ డైరెక్టర్‌కు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం విశేషం. అలా బాలయ్యని తనదైన మార్కు స్టోరీతో ఒప్పించిన ఒకే ఒక్కడు వివేక్ ఆత్రేయ. సీనియర్ డైరెక్టర్లతో మాత్రమే సినిమాలు చేస్తూ వస్తున్న బాలయ్యని సరికొత్త కథతో వివేక్ ఆత్రేయ ఒప్పించాడట. ఇటీవల నేచురల్ స్టార్ నాని కథానాయకుడిగా తెరకెక్కిన యాక్షన్ థ్రిల్లర్ -సరిపోదా శనివారం-. సరికొత్త కాన్సెప్ట్‌తో రూపొందిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సంచలన విజయాన్ని సాధించి రూ.100 కోట్లకు పైనే రాబట్టింది. దర్శకుడిగా వివేక్ ఆత్రేయ రైటింగ్ స్కిల్‌ని, స్క్రీన్‌ప్లేలో తను చేసిన జిమ్మిక్కుల్ని ప్రశంసించేలా చేసింది. ఈ మూవీ తరువాత ఏడాదిన్నర గ్యాప్ తీసుకున్న వివేక్ ఆత్రేయ ఈసారి ఊహించని విధంగా నందమూరి బాలకృష్ణతో భారీ యాక్షన్ డ్రామాకు శ్రీకారం చుడుతున్నాడు. ఇప్పటికే ఆయనకు స్టోరీ నెరేట్ చేసిన వివేక్ ఈ ప్రాజెక్ట్ విషయంలో బాలయ్య నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చేలా చేశాడు. టాలీవుడ్ స్టార్ ప్రొడక్షన్ కంపనీ అయిన మైత్రీ మూవీ మేకర్స్ ఈ సినిమాని అత్యంత భారీ స్థాయిలో నిర్మించబోతోందిలార్జర్ దెన్ లైఫ్ స్కేల్‌లో... -సరిపోదా శనివారం-లో లైట్ హార్టెడ్ యాక్షన్ ని చూపించిన వివేక్ ఆత్రేయ..బాలయ్యతో చేయబోతున్న మూవీతో మాత్రం ఓ రేంజ్‌లో యాక్షన్ బ్లాక్స్‌ని ప్లాన్ చేసి అందరిని షాక్‌కు గురి చేయబోతున్నాడట. స్టోరీ డిమాండ్ మేరకు ఈ మూవీ కోసం మాసీవ్‌గా భారీ స్థాయిలో బడ్జెట్‌ని కేటాయించబోతున్నారట. అంతే కాకుండా భారీ స్థాయిలో లార్జర్ దెన్ లైఫ్ స్కేల్‌లో ఈ ప్రాజెక్ట్‌ని తెరపైకి తీసుకొచ్చే ప్రయత్నాలు జరుగుతున్నట్టుగా ఇన్ సైడ్ టాక్. అంతే కాకుండా దీన్ని రెండు భాగాలుగా రిలీజ్ చేయాలా లేక వన్ పార్ట్‌తోనే ఎండ్ చేయాలా? అనే చర్చలు జరుగుతన్నట్టుగా తెలిసింది. ౣాశ్రీంశీ =ఋుూ - భర్తతో సమంత రంగుల పండుగ వచ్చే ఏడాది ఈమూవీని భారీ స్థాయిలో రిలీజ్ చేయాలని మేకర్స్, డైరెక్టర్ ప్లాన్ చేస్తున్నారట. బాలయ్య నటించనున్న 112వ ప్రాజెక్ట్ ఇది. దీనికి ముందు గోపీచంద్ మలినేని డైరెక్ట్ చేస్తున్న మూవీలో నటిస్తున్నారు బాలయ్య. ముందు దీన్ని పీరియాడిక్ డ్రామా స్టోరీతో హై రేంజ్‌లో చేయాలని ప్లాన్ చేశారు. కానీ బడ్జెట్ సమస్యల కారణంగా ఇప్పుడు యాక్షన్ స్టోరీని ఎంచుకుని చేస్తున్నారు. ఇదిలా ఉంటే వివేక్ ఆత్రేయ, మైత్రీ మూవీ మేకర్స్ కాంబినేషన్‌లో రానున్న ఈ ప్రాజెక్ట్‌లో నటించే హీరోయిన్, నటీనటులు, సాంకేతిక నిపుణులకు సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలోనే రానుంది.

# సుకుమార్ మనసులో కపూర్ వారసురాలా



మరికొన్ని రోజుల్లో మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ -పెద్ది- నుంచి రిలీజ్ అయిపోతాడు. ఇప్పటికే దాదాపు షూటింగ్ పూర్తయింది. మరికొన్ని రోజుల్లో మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ -పెద్ది- నుంచి రిలీజ్ అయిపోతాడు. ఇప్పటికే దాదాపు షూటింగ్ పూర్తయింది. క్లైమాక్స్ షూట్ జరుగుతోంది. ఇంకా కొన్ని రోజుల్లో చరణ్ రిలీవ్ అవుతాడు. అటుపై రిలీజ్ పనుల్లో దర్శకుడు బుచ్చిబాబు బిజీ అవుతాడు. ఇప్పటికే చరణ్ డబ్బింగ్ పనులు కూడా మొదలు పెట్టాడు. చకా చకా ఆ పనులు పూర్తి చేస్తున్నాడు. ఇటు దర్శకుడు సుకుమార్ చరణ్ తో తెరకెక్కించాల్సిన సినిమా పనుల్లోనూ బిజీ అయ్యాడు. సుకుమార్ టీమ్ ఆ పనుల్లో బిజీగా ఉంది. అయితే ఇందులో హీరోయిన్ ఎంపిక ఇంకా పూర్తి కాలేదు. చరణ్ కి జోడీగా ఏ నాయికను తీసుకుంటున్నారనే డిస్కషన్ ఇప్పటికే సోషల్ మీడియాలో మొదలైపోయింది. రష్మికా మందన్నా, సమంత, కృతి సనన్ వీళ్ల పేర్లు వినిపిస్తున్నాయి. కానీ వీరంతా సుకుమార్ గత చిత్రాల్లో పని చేసిన వారే. -రంగస్థలం-లో సమంత-చరణ్ కాంబినేషన్ చూసారు. సుకుమార్ తెరకెక్కించిన -వన్- సినిమాలో కృతి సనన్ హీరోయిన్ గా నటించింది. అదే సుకుమార్ తెరకెక్కించిన -పుష్ప- సినిమా లో రష్మికా మందన్నా నటించింది. మళ్లీ సుకుమార్ వీళ్లలో ఒకరిని హీరోయిన్ గా తీసుకునే అవకాశాలు ఎంత మాత్రం లేవు. ౣాశ్రీంశీ =ఋుూ - ఘాటుగా పార్వతి ఫోటో షూట్.. స్పెషల్ ఏంటి? సుకుమార్ హీరోయిన్లను రిపీట చేయడు. కొత్త భామల వైపే చూస్తాడు. ఈ నేపథ్యంలో చరణ్ కోసం కపూర్ వారసుల్ని అనుకుంటున్నట్లు వెలుగులోకి వచ్చింది. చరణ్ కి జోడీగా శ్రద్ధా కపూర్ ను తీసుకుంటే? ఎలా ఉంటుంది? అనే ఆలోచనను తన క్రియేటివ్ టీమ్ తో డిస్కస్ చేస్తున్నాడుట. అందుకు టీమ్ లో కొంత మంది సభ్యులు పాజిటివ్ గా స్పందించగా, మరికొంత మంది ఆమె కంటే ఉత్తమమైన నటిని సూచించినట్లు వెలుగులోకి వచ్చింది. శ్రద్ధాకపూర్ ప్రభాస్ తో నటించిన -సాహో -చిత్రాన్ని గుర్తు చేసి తెలుగు తెరపై ఫ్రెష్ ఫీలింగ్ రాదేమో అన్న సందేహం వ్యక్తం చేసారుట. ఆమె కంటే చరణ్-సుకుమార్ లు తమతో పనిచేయని ఓ కొత్త నటిని తీసుకుంటే బాగుంటుందని భావిస్తున్నారుట. సుకుమార్ రాసిన పాత్రకు అనుభవంతో పని లేకుండా ఏ నటి అయినా సూటువుతందిట. మరి అంతి మంగా హీరోయిన్ విషయలో సుకుమార్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటాడు అన్నది చూడాలి. హీరోయిన్ విషయంలో రామ్ చరణ్ కూడా కల్పించుకోడు. దర్శకుడికే పూర్తి స్వేచ్ఛనిచ్చి పాత్రకు సూట్ అయ్యే వారిని తీసుకోమంటాడు. అలా అంటే? సుకుమార్ ఇంకా కన్ఫ్యూజ్ అవుతాడు. ఎందుకంటే ఈయన కన్ఫ్యూజన్ మాస్టర్ అని అందరికీ తెలుసు. సుకుమార్ తనకన్నా చిన్నవారైనా, తన అసిస్టెంట్ అయినా సరే వాళ్ల మాటకు అంతే గౌరవం ఇస్తాడు. క్రియేటివ్ గా ఎవరు షేర్ చేసుకున్నా? వారిని ప్రోత్సహించడం సుకుమార్ ప్రత్యేకత.

NETI SHUBHODAYA Publisher, Editor and Owned by GONGURA SRINIVASA RAO, D No : 41-29/6-76, RANIGARI THOTA, KRISHNALANKA,VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520013. PRGI Reg No -"APTEL/26/A1193 .. Cell No - 9696571571 ..... Printed At SUNDAY PRINTING PRESS,"D No : 1-17-18, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006 .